నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 12 జూన్ 2023

కోటగుళ్లలో ఘనంగా కవి సమ్మేళనం

హాజరైన అడిషనల్ కలెక్టర్ దివాకర

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దశాబ్ది ఉత్సవాల కవి సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించింది. అడిషనల్ కలెక్టర్ దివాకర, ట్రెయినీ కలెక్టర్ ఉమా శంకర ప్రసాద్, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి హాజరయ్యారు. ముందుగా ప్రజా ప్రతినిధులు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు కవి సమ్మేళనం సందర్భంగా జిల్లాలో ఉన్న కవులు కళాకారులు హాజరయ్యారు. కవులు వారి కవితలను వినిపించారు అనంతరం కవులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్ మంద అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీ నరసింహారావు, ఎంపీడీవో అరుంధతి ఇన్‌చార్జి హరిచంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

'తొలకరి జల్లులతో కేరింత...!



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా ఆదివారం తొలకరి జల్లులు కురిసాయి. ఎన్నో రోజులుగా ఎండలకు వడగలుపులకు ఇబ్బందులు పడ్డ ప్రజలు ఉదయం నుండి వాతావరణం చల్ల పడడంతోపాటు చిరు జల్లులు కురవడంతో తొలకరి ప్రారంభమైందన్న వాతావరణం ఏర్పడిందని తెలుపుతున్నారు. ఇప్పటికే పొలాలను చదును చేసిన రైతులు ఒకటి రెండు రోజులు వర్షాలు కురిస్తే వరినారులు పోసుకోవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజుల తర్వాత చిరుజల్లులు పడుతూ వాతావరణం చల్లబడడంతో ప్రజలు సంతోషమైన అనుభూతి వ్యక్తం చేస్తున్నారు. మరో జల్లు పడితే పత్తి విత్తనాలు నాటుకోవచ్చని రైతులు పేర్కొంటున్నారు. కాగా పిల్లలు వర్షంలో తడుస్తూ కేరింతలు కొట్టారు.



బ్రెయిన్ స్ట్రోక్‌తో ములుగు జెడ్పీ చైర్మన్

కుసుమ జగదీష్ హఠాన్మరణం





నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీష్(47) ఆదివారం హఠాన్మరణం చెందారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో అస్వస్థతకు గురైన కుసుమ జగదీష్‌ను కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటికే జగదీష్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు.

సంతాపం తెలిపిన సీఎం కేసీఆర్

కుసుమ జగదీష్ తన 10వ తరగతిలోనే (1991) ఉద్యమ ఆలోచనలు మొదలై, కాలేజీ సమయంలో విశ్వ భారతి యూత్ ప్రారంభించారు. అప్పటినుండే ఉద్యమాలలో కీలకపాత్ర పోషించారు. విశ్వభారతిలో ఉన్న సమయంలోనే గుట్కా, గుడుంబా ఉద్యమాలు ప్రారంభించి అప్పటి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అప్పటి నుండే కుసుమ జగదీష్ ఉద్యమ బాట పట్టారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని చురుకైన పాత్ర పోషించారు. మొదట తెలంగాణ స్టేట్ యూత్ ఆర్గనైజర్‌గా ప్రారంభించి ప్రస్తుత జెడ్పీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారునిగా జగదీష్ అలుపెరుగని పోరాటం చేశారు. బీసీ నేతగా ఆయనకు ములుగు జెడ్పీ చైర్మన్ అవకాశం దక్కింది. కాగా, జగదీష్ ఈ ఏడాది ఏప్రిల్ 1న సైతం గుండెపోటుతో అపస్మారక స్థితిలో కి వెళ్లారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఆయన భార్య రమాదేవి సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడారు. ఇప్పుడు అదే తరహాలో మరోసారి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో జగదీష్ మతి చెందారు. మతుడు జగదీష్ కు భార్య రమాదేవి, కుమారుడు వెంకట సత్య దేవ్, కూతురు హర చందన, తల్లిదండ్రులు ఉన్నారు.

నేడు అంతిమయాత్ర

పాల్గొననున్న మంత్రి కేటీఆర్

తెలంగాణ తొలి దశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు చురుకైన పాత్ర పోషించి తెలంగాణ ఏర్పాటులో తన వంతు కషి చేసి బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రియ శిష్యుడు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ హఠాత్మరణం బీఆర్ఎస్‌కు తరనిలోటు అని నేతలు తెలిపారు. నేడు ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి కుసుమ జగదీష్ అంతిమయాత్ర ప్రారంభమవుతుందని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొనున్నారని తెలిపారు. ములుగు నియోజకవర్గ పార్టీ కుటుంబ సభ్యులు, కుసుమ జగదీష్ అభిమానులు పాల్గొనాలని కోరారు.

అండగా ఉంటాం : సీఎం కేసీఆర్

ములుగు జెడ్పీ చైర్మన్, కుసుమ జగదీష్ అకాల మరణం పట్ల సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి మతి పట్ల సీఎం ఆవేదన చెందారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నాటి ఉద్యమంలో జగదీష్ పోషించిన చురుకైన పాత్రను, ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడుగా జిల్లా పరిషత్ చైర్మన్‌గా జగదీష్ చేస్తున్న సేవలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకు న్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. జగదీష్ కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జగదీష్ మరణం దురదష్టకరం : మంత్రి సత్యవతి రాథోడ్



బ్రెయిన్ స్ట్రోక్‌తో మతిచెందిన ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ పార్థివ దేహానికి ఆదివారం గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ నివాళులర్పించారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ ములుగు జెడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీష్ హఠాన్మరణం దురదష్టకరమని మంత్రి అన్నారు. అతి చిన్న వయసులో ఆయన మతి తీవ్రంగా కలిచివేసిందన్నారు. దాదాపు 2001 నుంచి కుసుమ జగదీష్ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో చురుగ్గా పనిచేశారని, అనేకసార్లు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి పోరాటాల్లో, ఉద్యమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని ఉద్యమ కాలంనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆయన మతి బీఆర్ఎస్ పార్టీకి, ములుగు జిల్లా ప్రజలకు తీరని లోటు అన్నారు. నూతనంగా ఏర్పడ్డ ములుగు జిల్లా ప్రజల మన్ననలు పొందారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నేడు ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అంతక్రియలో పాల్గొంటారని తెలిపారు. మాజీ ఎంపి సీతారాం నాయక్, జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, స్థానిక సర్పంచ్ చంద కుమారస్వామి,తదితరులు ఉన్నారు.

కుసుమ జగదీష్ హఠాన్మరణం బాధాకరం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ హఠాన్మరణం బాధాకరమని రాష్ట్ర గ్రామీణాభివద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం ములుగులోని జగదీష్ స్వగహంలో జగదీష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం మంత్రి మాట్లాడారు. నిన్న మొన్నటి వరకు కలివిడిగా తిరిగిన జగదీష్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నాటి ఉద్యమంలో జగదీష్ చురుకైన పాత్ర పోషించారన్నారు. ములుగు జిల్లా పార్టీ అధ్యక్షుడుగా, జిల్లా పరిషత్ చైర్మెన్‌గా జగదీష్ ములుగు ప్రాంత అభివద్ధికి కావాల్సిన నిధుల గురించే అడిగేవారని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.



ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

ములుగు/భూపాలపల్లి/మహబూబాబాద్//మట్టెవాడ/జనగామ కలెక్టరేట్ :

నిరుద్యోగులు ఎంతగానో ఎదురు చూసిన గ్రూప్ 1 ఫిలిమ్స్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయి. గ్రూప్-1 పరీక్ష ప్రిలిమ్స్ రాయడానికి పరీక్ష కేంద్రాలకు విచ్చేసిన అభ్యర్థులకు అన్ని రకాల సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేశారు. ములుగు జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల(జాకారం)లో ఏర్పాటు చేసిన పరిక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించా మని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 7 పరీక్షా కేంద్రాల్లో 1931 మంది అభ్యర్థులకు పరీక్షా రాయాల్సి ఉండగా, 1262 మంది హాజరైనట్టు తెలిపారు. 669 మంది గైర్హాజరు అయినట్లు, 65.35 శాతం హాజరు నమోదైనట్టు తెలిపారు. తహసిల్దార్ ఎం సత్యనారాయణ స్వామి ఉన్నారు.

జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రాలను ఎస్పి సురేందర్ రెడ్డి పర్యవేక్షించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

మహబూబాబాద్ జిల్లాలో గ్రూప్-1 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ఆదివారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని తక్షశిల హై స్కూల్, అనంతారం రహదారిలో ఉన్న తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ లను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో 13 కేంద్రాలలో 4046 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్షలను రాస్తున్నందున పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నామని, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్టు తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి రామకష్ణ, జిల్లా పంచాయతీ అధికారి నర్మద, తహసీల్దార్‌లు విజయకుమార్, ఇమ్మనియెల్, మహ్మద్ గౌస్, డి.టి.వీరన్న ఉన్నారు.

144 సెక్షన్ ఏర్పాటు ఎస్పి శరత్ చంద్ర పవర్

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని మహర్షి విద్యాలయం ప్రభుత్వ డిగ్రీ పరిష కేంద్రాలను ఎస్పీ తనిఖీ చేశారు.

వరంగల్ జిల్లా కేంద్రంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. హంటర్ రోడ్డు లోని గ్రీన్ వుడ్ పాఠశాల పరీక్ష కేంద్రంను పరిశీలించిన ఆమె అభ్యర్థులు పరీక్షలు రాస్తున్న తీరు పరిశీలకుల పర్యవేక్షణను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం పరీక్ష కేంద్ర నిర్వాహకులను మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాలో గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని అత్యంత పకడ్బందీగా నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. 3409 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 2330 మంది పరీక్ష రాశారని, 1079 మంది అభ్యర్థులు పరీక్షకు గైరాజరైనట్లు కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, ప్రఫుల్ దేశాయ్ కూడా పలుచోట్ల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారుల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.



నేటి నుంచి మోగనున్న 'బడి గంట'

ప్రచారానికే పరిమితమైన మన ఊరు- మనబడి
ఉపాధ్యాయుల కోసం విద్యార్థుల ఎదురుచూపు

నవతెలంగాణ- హన్మకొండ

నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునర్ ప్రారంభం కాబోతున్నాయి. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలనే తలంపుతో తెలంగాణ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా మన ఊరు మనబడి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కానీ మన ఊరు మన బడి అనే కార్యక్రమం కేవలం ప్రచారానికే పరిమితమైంది. ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించడానికి హనుమకొండ జిల్లాలో 176 పాఠశాలల ను గుర్తించింది కానీ నామమాత్రంగా ఇప్పటివరకు కేవలం 15 పాఠశాలలు మాత్రమే ఈనెల 20వ తేదీన విద్యా దినోత్సవం సందర్భంగా ప్రారంభించడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. జిల్లాలో మన ఊరు- మనబడి కార్యక్రమం కింద 176 పాఠశాలలకు ప్రభుత్వం 85 కోట్లు ఖర్చు చేయడానికి బడ్జెట్లో నిధులు కేటాయించారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 10 కోట్లు ఈజీఎస్ కింద మరో 1.5 కోట్లు అంటే మొత్తం 11.5 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి- కార్యక్రమానికి ఇలాంటి ప్రాముఖ్యతనిస్తుందో అర్థమవుతుంది. గత రెండు సంవత్సరాలుగా కేవలం 15 పాఠశాలలకు పనులు పూర్తి చేసింది మరో 161 పాఠశాలలకు ఇంకా 74 కోట్ల రూపాయలు మంజూరు చేయాల్సి ఉంది.



ప్రభుత్వ బడులపై పట్టింపేది?

జిల్లాలో ఇప్పటివరకు 59 ప్రభుత్వ బడుల్లో 8333మంది విద్యార్థులు 362 మంది ఉపాధ్యాయులు, 432 స్థానిక సంస్థల స్కూళ్లలో 26 వేల 35 మంది విద్యార్థులు 1991 మంది ఉపాధ్యాయులు, కేజీబీవీ 9పాఠశాలల్లో 2595 మంది విద్యార్థులు 149 ఉపాధ్యాయులు, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో 12250 మంది విద్యార్థులు 46 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇంత మంది విద్యార్థులకు గ్రేడ్ వన్ హెడ్మాస్టర్లు 11, గ్రేడ్ 2 హెడ్మాస్టర్లు 2, మ్యాథమెటిక్స్ 53, ఫిజిక్స్ 4, బయోసైన్స్ 15, సోషల్ స్టడీస్ 38 పిఎస్ హెచ్ఎంలు 45 , ఎస్జీటీలు 74 పీఈటీలు 6 మ్యూజిక్ టీచర్లు 17 ఇలా మొత్తము జిల్లాలో 318 మంది ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వ బడు లను బలోపేతం చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్ర చారం చేస్తున్న అటు మన ఊరు మనబడి కార్యక్ర మానికి మొండి చేయి చూపి కనీసం ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయకపోవడంతో నేడు నుంచి ప్రారంభం కావాల్సిన ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఏ విధంగా చదువు నేర్చుకుంటారో తల్లిదండ్రులకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందో చూడాలి.



భూపతిపూర్‌లో తాగునీటి కష్టాలు

మరమ్మతుకు నోచుకోని చేతి పంపులు
తాగునీటికి తల్లాడుతున్న ఆదివాసీలు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి భూపతిపూర్ ఆదివాసి గ్రామంలో తాగునీటి సమస్య వెంటాడుతోంది. నెల రోజులుగా పట్టించుకునే వారు కరువయ్యారు. గంగారం గ్రామపంచాయతీలోని భూపతిపూర్ గ్రామంలో సుమారు 100 ఇండ్లు, 500 జనాభా గల పూర్తి ఆదివాసి గిరిజన కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు. వీరు గొంతు తడుపుకునేందుకు గ్రామంలోని ఆరు హ్యాండ్ పంపులు వేశారు. మిషన్ భగీరథ నీరు వాటర్ ట్యాంక్ కూడా ఉంది. మిషన్ భగీరథ నీరు నెలరోజుల నుండి రావడం లేదు. గ్రామంలో 6 హ్యాండ్ పంపు(చేతి బోరు)కు నాలుగు చెడిపోవడంతో వీరికి నీటి కష్టాలు ఆరంభమయ్యాయి. రెండు చేతుపంపులతో ఊరు మొత్తం 100 కుటుంబాల ఆదివాసీలు తాగునీరు తెచ్చుకోవడానికి తండ్లాడుతున్నారు. గ్రామంలోని తాగునీటి సమస్యపై పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా పట్టించుకునేవారు కరువయ్యారని గ్రామస్థులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిందిగా అంతా వేడుకుంటున్నారు. ఈ సమస్యను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామ్ చరణ్ తో వివరణ అడగగా చిన్నబోయినపల్లిలో మరమ్మతులు ఉండడంతో ఇబ్బంది ఏర్పడిందని, రేపటి వరకు సమస్య పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే 'రెడ్యా'కు నిరసనల సెగ !

పెరుగుతున్న అసంతృప్తి, వ్యతిరేకత

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌కు తాజాగా అడుగడుగునా నిరసనల సెగ తగులుతుంది. రాజకీయాల్లో కురువృద్ధుడిగా నియోజకవర్గంలో తిరుగులేని నేతగా ఎదిగిన 'రెడ్యా'కు ప్రస్తుత నిరసనలు చెమటలు పుట్టిస్తున్నాయి. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని డోర్నకల్, నర్సింహుల పేట, దంతాలపల్లి మండలాల్లో ఎమ్మెల్యే పాల్గొన్న పలు సమావేశాల్లో సొంత సామాజిక వర్గానికి చెందిన వారే నిలదీయడం, వ్యతిరేకంగా నినాదాలు చేయడం గమనార్హం. పుణ్యతండా పరిధిలోని బోడహట్టితండాలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రసంగిస్తుండగానే గ్రామస్తులు అడ్డుకొని మైక్ లాక్కొని తిప్పిపంపడం చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లోనే 'రెడ్యా' ఇవే నాకు చివరి ఎన్నికలంటూ ప్రచారం చేశారు. తాజాగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఈసారి మళ్లీ నేనే పోటీ చేస్తానంటూ ప్రకటించడం బీఆర్ఎస్ వర్గాలను సైతం విస్మయానికి గురిచేసింది. పార్టీ నాయకత్వం ప్రకటించకముందే 'రెడ్యా' స్వయంగా తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకోవడం పార్టీలో చర్చకు దారితీసిం. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందుతూ వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్న సీనియర్ నేత, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌కు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు చుక్కలు చూపిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పలు ఆత్మీయ సమావేశాల్లోనూ అసంతృప్తి వ్యక్తమైన సందర్భాలున్నాయి. ఈ సమావేశాల్లో 'రెడ్యా' మంత్రి సత్యవతి రాథోడ్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు ఎక్కుపెట్టడం అంతర్గతంగా వున్న పార్టీలోని వర్గపోరు బహిర్గతమైంది. పలు సమావేశాలు ప్రజల భాగస్వామ్యం లేక వెలవెలపోయాయి. డోర్నకల్ నియోజకవర్గంలో రాజకీయాలను శాసించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఒకే ఒకసారి ఓడిపోయారు. వరుస గెలుపులతో నియోజకవర్గంలో గట్టిపట్టున్న నేతగా ఆయన స్థిరపడిపోయారు. అలాంటి నేతకు సొంత సామాజిక వర్గానికి చెందిన ప్రజలే అడ్డుకుంటుండడం, సమస్యలను పరిష్కరించలేదంటూ నిలదీయడం చర్చనీయాంశంగా మారింది.



రూటు మార్చిన 'రెడ్యా'

గత శాసనసభ ఎన్నికల్లో ఇవే నా చివరి ఎన్నికలంటూ ప్రకటించి ప్రచారం నిర్వహించి విజయం సాధించిన ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ తాజాగా ఈ ఎన్నికల్లోనూ నేనే పోటీ చేస్తానని ప్రకటించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుండి 'రెడ్యా' కుమార్తె, మహబూబాబాద్ ఎంపి మాలోత్ కవిత, కుమారుడు డిఎస్ రవిచంద్రనాయక్ బరిలోకి దిగుతున్నారనే ప్రచారం జరిగింది. తాజాగా కురవి మండలంలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో నేనే పోటీ చేస్తానని ప్రకటించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం ప్రకటించకుండానే స్వయంగా తానే ప్రకటించుకోవడం చర్చకు దారితీసింది.

ప్రశ్నిస్తే ఫించన్ కట్..

అజ్మీరాతండాలో సమస్యలు పరిష్కారం కాలేదని ప్రశ్నించిన అజ్మీర మంగ్నిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంగ్ని ఫించన్ రద్దు చేయాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే మరిపెడ మండలం మూల మారి తండాలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంపై ఎమ్మెల్యేను స్థానికులు నిలదీశారు.

మంత్రి వర్గీయులపై ఆగ్రహం

మరిపెడ మండలంలో ఇటీవల ఒక గ్రామపంచాయతీని సందర్శించిన క్రమంలో రూ.40 లక్షల విలువ చేసే బిల్లులు ఇవ్వడం లేదని ప్రశ్నించిన సర్పంచ్‌పై ఎమ్మెల్యే రెడ్యానాయక్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీవు సత్యవతి వర్గీయుడివి, నీ బిల్లులు చేయమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. గత కొద్దిరోజులుగా డోర్నకల్ నియోజకవర్గంలో వరుసగా జరుగుతున్న సంఘటనలన్నీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పట్ల వున్న వ్యతిరేకతను బహిర్గతం చేస్తున్నాయి. తనను ఓడించడానికి మంత్రి సత్యవతి రాథోడ్ గత ఎన్నికల్లో కుట్ర చేసిందని విమర్శించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ తాజాగా మంత్రి వర్గీయులను లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగుతున్నట్లు జరుగుతున్న సంఘటనలను బట్టి అర్థమవుతుంది. దీంతో డోర్నకల్ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో వరుస సంఘటనలు ఆసక్తికరంగా మారాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం సైతం నియోజకవర్గంలోని పరిణామాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా రాజకీయాలు వేడెక్కుతుండడం, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ప్రజలు నినాదాలు చేయడం, మాట్లాడకుండా అడ్డుకోవడం తదితర ఘటనలు 'రెడ్యా'కు తలనొప్పిగా మారాయి. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ 'రెడ్యా'కు దక్కుతుందా ? లేదా ? అన్న చర్చ జరుగుతుంది.



దివ్యాంగులకు సీఎం కేసీఆర్ పెద్దపీట

నెలకు రూ 4116 పెన్షన్ డబ్బులు
ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో దివ్యాంగులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ పింఛన్ రూ.4,416కు పెంచి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. దివ్యాంగులకు ఆసరా పెన్షన్ రూ 4116 పెంచినందుకు ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి దివ్యాంగుల ఆధ్వర్యంలో పాలాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ. 4116 ఇచ్చేందుకు నిర్ణయించారన్నారు. రాష్ట్రంలో అనేక సాగు, తాగు నీరు ప్రాజెక్టులు నిర్వహించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఇందులో భాగంగానే జనగామ నియోజకవర్గంలో గోదావరి నీటి ద్వారా సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నామన్నారు. త్వరలో నిర్వహించే శాసనసభ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను ప్రజలు మరోసారి దీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పి జమున, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి సిద్ధి లింగం, ఆయా మండలాల ఎంపీటీసీలు జడ్పీటీసీలు జనగామ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో బాలింత మృతి

వైద్యుల నిర్లక్ష్యమేనని బంధువుల ఆందోళన

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కోసం వచ్చిన మందుల నేహా(25) వైద్యుల శస్త్ర చికిత్స అనంతరం ఆడ శిశువుకు జన్మ ఇచ్చి మృతి చెందిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. భర్త మందులు అనిల్ కథనం ప్రకారం బయ్యారం మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మందుల నేహ ప్రసవం కోసం తొమ్మిది నెల గర్భిణీ మానుకోట ప్రభుత్వాసుపత్రికి శనివారం ఉదయం వచ్చింది. అదే రోజు సాయంత్రం స్నేహకు ఆపరేషన్ థియేటర్‌లో చికిత్స చేయగా ఆడ శిశువు జన్మించింది. వెంటనే బంధువులకు అప్పగించారు బాలింతను మూడు గంటల తర్వాత వార్డుకు షిఫ్ట్ చేశారు. గంట తర్వాత బాలింతకు మొత్తం వాళ్లంతా నొప్పులు తీవ్రమైన చెమటలతో అస్వస్థకు గురికాగా భర్త అనిల్ వైద్యులను పిలిచాడు. సిస్టర్లు వచ్చి నేహను ఇతర వార్డులకు హడావిడిగా తరలించే క్రమంలోనే మృతిచెందింది. వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే తన భార్య మృతి చెందిందని అనిల్ ఆరోపించారు. మృతదేహంతో ఏరియా ఆసుపత్రి ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. పోలీసులకు మృతుడి బంధువులకు తీవ్ర ఘర్షణ జరగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు ఆందోళనకారులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతురాలి భర్త అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



హేమాచలంలో సందర్శకుల సందడి



నవతెలంగాణ-మంగపేట

శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆదివారం సందర్శకుల సందడి నెలకొంది. సోమవారం నుండి పాఠశాలలు తెరుచుకోనుండడంతో తల్లిదండ్రులు వారి పిల్లలను తీసుకుని హేమాచలం చేరుకోని ప్రత్యేక పూజలు చేశారు. మృగశిర కార్తె కావడంతో వాతావరణంలో కొంత మార్పు రావడంతో రాష్ట్రంలోని సుదూర ప్రాంతాలకు చెందిన సందర్శకులు హేమాచలం చేరుకోని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణాల్లోని చింతామణి, దైతమాత, శ్రీరమాచంద్రశేఖరస్వామి, వేణుగోపాలస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సందర్శకుల సౌకర్యార్థం ఈవో శ్రవణం సత్యనారాయణ, అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, రాజశేఖరశర్మ, వెంకటనారాయణ శర్మ, ఏడునూతుల ఈశ్వచంద్ రామానుజ దాసు, పవన్ కుమారాచార్యులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ఆదివారం జరిగిన గ్రూప్1 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా పరిశీలించారు. ముందుగా భూపాలపల్లి లోని మాంటిస్సోరీ స్కూల్, జెటిపిహెచ్ఎస్ చెల్పూర్ లోని జెడ్‌పీహెచ్ఎస్ లలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. సంబంధిత అధికారులను పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పొడి దుక్కిలోనే 'పత్తి విత్తనాలు'

ఇక వర్షమే దిక్కంటున్న రైతులు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో కొందరు పత్తి రైతులు పుషి భూమిలోనే పత్తి విత్తనాలను నాటుతున్నారు. దాదాపు 30 శాతం రైతులు కథ నాలుగు సంవత్సరాలుగా ఈ విధానాన్ని అవలంభిస్తున్నట్లు తెలుపుతున్నారు. పొడి దుక్కిలో పత్తి విత్తనాలు నాటడం వల్ల తొలకరి జల్లులకు చక్కటి మొలకలు వస్తాయని పదేపదే జల్లులు కురుస్తుండడంతో మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుదల ఉంటుందని అంటున్నారు. వర్షం రానట్లయితే పరిస్థితి ఏంటనీ రైతులను అడిగితే తడి తగలనంతవరకు గింజకు ఏమి కాదని తెలుపుతున్నారు. వర్షం వరదలుల్లి స్థాయిలో కురిస్తేనే కొంత నష్టం జరుగుతుంది తప్ప చిరు జల్లుల వల్ల ఎలాంటి నష్టం ఉండదని గింజలు తప్ప పోకుండా మొనస్థాయని అంటున్నారు. ఒక్కో ప్యాకెట్ సుమారు 850 రూపాయల వరకు చెల్లించి తెచ్చినట్లుగా రైతులు చెబుతున్నారు. ఈ పద్ధతి వల్ల పెద్దగా నష్టం ఉండదని జల్లులు పడితే మొలకెత్తడమే కాకుండా ముందుగా మొలకెత్తిన మొక్కలకు తర్వాత మొలకెత్తిన మొక్కలకు అభివృద్ధిలో వ్యత్యాసం ఉంటుందన్న అనుభవాన్ని రైతులు తెలుపుతున్నారు. వాస్తవానికి ఈ పద్ధతిని మనం అంగీకరించకపోయినప్పటికిని నాలుగు సంవత్సరాలుగా ఈ పద్ధతిని అవలంభిస్తున్నారు. వర్షం పడిన తర్వాత గింజలు నాటిన రైతుల కంటే అధిక దిగుబడులను సాధించినట్లు సమాచారం. అదునుకు వ్యవసాయం చేయాలని అదును తప్పిన వ్యవసాయం అక్కరకు రాదని రైతులు పేర్కొంటున్నారు. వేటకు ప్రత్యేక పుషి భూమిలో గింజలు నాటే రైతుల సంఖ్య పెరుగుతుండడం ప్రత్యేకం. వ్యవసాయ అధికారులు ఈ విధానం మంచిది కాదని చెప్పినప్పటికీ కొందరు రైతులు ఆచరిస్తూ వస్తున్నారు. వారి దిగుబడును చూసి వారి పక్క రైతుల కూడా వారినే అనుసరిస్తున్న పరిస్థితి. శాస్త్రీయంగా ఈ విధానం తప్పని తెలిసిన తప్పనిసరి ఐ అనుసరిస్తున్నామని రైతులు అంటున్నారు. ఎప్పుడైనా పత్తి గింజలు చిరుజల్లులతో పూర్తిస్థాయిలో మొలకెత్తుతాయని భారీ వర్షం అయితే కొంత మొలవకుండా పోయే పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. అందువల్ల ప్రాథమిక దశలో భారీ వర్షం పడిన పొడి దుక్కి కావడం వల్ల నీటిని పీల్చివేయడం వల్ల గింజలు పూర్తిస్థాయిగా మొలకెత్తే అవకాశాలు ఉంటాయని రైతులు పేర్కొంటున్నారు.



నాలుగు సంవత్సరాలుగా..

పొడి దుక్కిలో గింజలు నాటుతున్న నాగరాజును ఈ పద్ధతి మంచిది కాదు కదా దీనివల్ల విలువైన గింజలు నష్టపోతాం అని అంటే గత నాలుగు సంవత్సరాలుగా ఈ పద్ధతిని అవలంబిస్తున్నానని సాధారణ పరిస్థితుల కంటే దిగుబడులు కూడా అధికంగా వస్తున్నాయని ముందుగానే మలవడం వల్ల మొదటి కాపు గట్టిగా వస్తుందని దీపావళికి ముందే కొత్తపత్తిని తీసుకుని మార్కెట్ కు వెళ్లి వ్యవసాయ ఖర్చులకు డబ్బులు వస్తున్నాయని తెలుపుతున్నాడు.

-నాగరాజు వెంకటాపురం రైతు



నేడు మెగా జాబ్ మేళా....

ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ నిర్వహకులు

నవతెలంగాణ- హనుమకొండ

నగరంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నేడు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు దాస్యం ప్రణయ భాస్కర్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి తెలంగాణ స్ఫూర్తి ప్రదాత దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60వ డివిజన్ కార్పొరేటర్, ఫౌండేషన్ చైర్మన్ దాస్యం అభినవ్ భాస్కర్ కృషితో 50కి పైగా కంపెనీలతో 5000కు పైగా ఉద్యోగాలతో మెగా జాబ్ మేళాను వాగ్దేవి డిగ్రీ, పిజి కళాశాలలో ఉదయం 9 గంటల నుండి 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ కో ఆర్డినేటర్ పిన్నింటి విజయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్‌తోపాటు ఆపై పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత వరకు ఉద్యోగాలు కల్పించనున్నామని తెలిపారు. యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా,నగర పోలీస్ కమిషనర్ రంగనాథ్, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ హాజరుకానున్నారని తెలిపారు. మెగా జాబ్ మేళాకు ఇప్పటికే 1500 రిజిస్ట్రేషన్ల ద్వారా అనూహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ బాధ్యులు రోకుల సతీష్,ఎతిరాజుల నరేష్,నక్క వివేక్,శేఖర్,సోను తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాలలో రాణించాలి

అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి వినోద్ కుమార్



నవతెలంగాణ-కమలాపూర్

యువత అన్ని రంగాలలో రాణించాలని అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువు వివిధ ఆటల పై శ్రద్ధ పెట్టాలని సూచించారు. యువతకు సరైన ప్రోత్సాహం అందకనే యువత క్రీడలలో వెనుకబడి పోతున్నారని అన్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం అందిం చాలని కోరారు. యువతను అన్ని విధాల ఆదుకుంటే అత్యున్నత స్థాయిలో రాణిస్తారని తెలిపారు. మాట్ల కుమార్ పుల్ల రాజేష్, కొయ్యడ సునీల్, క్రికెట్ బ్యాట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శనగరపు భాను ప్రసాద్, శనిగరపు నిశాంత్, పులి వెంకట రమణ, దొగ్గల శంకర్, శనిగరపు రంజిత్, శనిగరపు బద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎస్బీఐ యూనియన్ సమావేశాలు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా యూనియన్ హైదరాబాద్ సర్కిల్ కాంబినెడ్ రీజినల్ కాన్ఫరెన్స్ వరంగల్ మోడ్యూల్ హన్మకొండ లోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ జనరల్ సెక్రటరీ మాట్లాడారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. వేతనాలను కూడా పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ వరంగల్, హనమకొండ, కరీంనగర్, కొత్తగూడెం నాలుగు జిల్లాలు వరంగల్ రీజియన్ పరిధిలోకి వస్తాయన్నారు. ఇక్కడ సమావేశం ఏర్పాటు చేసుకొని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకుంటూ వినియోగదారులను ఆకట్టుకునే విధంగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగారేపాక రాజేందర్(గణపురం) ఉపాధ్యక్షులుగా కొడారి బాబు(పరశురామ్ పల్లి), సాయిని నాగేశ్వర్ రావు(కర్కపల్లి), బోళ్ల పరశురాములు(చెల్పూర్), ప్రధాన కార్యదర్శులుగా కన్నెబోయిన కుమారస్వామి (అప్పయ్యపల్లి), రాందాసు ప్రభాకర్(చెల్పూర్), చింతకుంట్ల శ్రీనివాస్(బస్వ రాజుపల్లి), ప్రచార కార్యదర్శి గా వంగ రవి(నగరంపల్లి), అధికార ప్రతినిధిగా మామిండ్ల మల్లిఖార్జున్(గణపురం), కోశాధికారిగా ఒద్దుల అశోక్ రెడ్డి(లక్ష్మారెడ్డి పల్లి), కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల మండల ప్రెసిడెంట్లు. మండల రైతు విభాగం ప్రెసిడెంట్‌గా చింతిరెడ్డి సమ్మిరెడ్డి(పరశురామ్ పల్లి) మండల కార్మిక విభాగం ప్రెసిడెంట్ గా ఒరగంటి కిరణ్ రావు(దుబ్బపల్లి) మండల బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా మేడిపల్లి రాజు(కర్కపల్లి), మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా ఆరుముళ్ళ ఎల్లస్వామి(గణపురం), మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గా హట్కర్ రాజునాయక్(బస్వరాజుపల్లి), మండల వాణిజ్య సెల్ ప్రెసిడెంట్ గా కట్కూరి శ్రీనివాస్(గణపురం), మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్‌గా వేముల వంశీ(చెల్పూర్), మండల మైనారిటీ విభాగం ప్రెసిడెంట్‌గా ఎండీ పాషా(గణపురం)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీగ మల్లారం మహిళ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని మల్లారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆదివారం తెలిపారు. అధ్యక్షురాలుగా గుగులోతు నిర్మల, ఉపాధ్యక్షురాలుగా శీలం సారమ్మ,ప్రధాన కార్యదర్శిగా కడారి రజిత, కోశాధికారిగా నక్క తిరుమల,సంయుక్త కార్యదర్శిగా సింగనవేన స్వప్న,ప్రచార కార్యదర్శిగా ముక్కరవేన స్వప్న,గౌరవ అధ్యక్షురాలుగా గిరినే భాగ్యమ్మ,అధికార ప్రతినిధిగా పిట్టల స్వరూప,సలహాదారుగా మీసాల రజిత,ముఖ్య సలహాదారులుగా పల్నాటి శారదాఫోపాటు ఐదుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు అవిర్నేని ప్రకాష్ రావు,నాయకులు రాజేశ్వరరావు మొరలి, గిర్నేని రాజేశ్వరరావు, రవీందర్‌రావు, భూక్య రాజు నాయక్ పాల్గొన్నారు.



ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన

నవతెలంగాణ-మహదేవపూర్

ముకునూరు గ్రామంలో బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పాల్గొని రూ.10,000 విరాళం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలం సత్యం, నరేందర్‌రావు, యుగేందర్‌రావ్, శ్రీనివాసరావు, శ్రీపతి రావు, సురేష్, శ్రీను ఉన్నారు.



కాళేశ్వరంలో కవిసమ్మేళనం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయంలో డాక్టర్ మాడుగుల భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులు గుమ్మిడం ఆశన్న వైకుంఠ పండా, పులి మధుకర్, పులి సత్యనారాయణ శ్రీధర్, కవులు, రచయితలు, అర్చక సిబ్బంది పాల్గొనగా కవులను రచయితలను సన్మానించారు.

కొత్తగూడెం తరలిన సీపీఐ శ్రేణులు

నవతెలంగాణ -హనుమకొండ

కొత్తగూడెంలో ఆదివారం నిర్వహిస్తున్న సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభకు హనుమకొండ జిల్లా నుండి వేలాది మంది సిపిఐ కార్యకర్తలు తరలివెళ్లారు. కొత్తగూడెం వెళ్లేందుకు సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలులో వరంగల్ రైల్వే స్టేషను నుండి బయలుదేరి వెళ్లారు. తరలివెళ్ళిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మీ, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, కండె నర్సయ్య రాసమల్ల దీనా, మనోహర్, దేవా తదితరులు ఉన్నారు.



చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బోడ్డు స్మరన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని, జిల్లాలో శ్రీ చైతన్య, వంటి అనేక కార్పొరేట్ పాఠశాలల్లో యదేచ్ఛగా ఫీజులు వసూళ్లు చేస్తూ, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు చెప్పారు. అనుమతులు లేకుండా శ్రీ చైతన్య విద్యాసంస్థలు పదుల సంఖ్యలో బ్రాంచీలు ప్రారంభిస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. యూనిఫారం, షూస్,టై,బుక్స్, స్పోర్ట్స్ డ్రస్ తదితర మెటీరియల్ తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు ఫీజులు నియంత్రించకపోతే పాఠశాలల ఎదుట ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థి సంఘ నాయకులతో ఏసీజీఐ ఎస్ మాధవరావు మాట్లాడుతూ తగు చర్యలు తీసుకునేలా చూస్తానని, జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరు రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జమ్మి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక ఫలితాలే తెలంగాణలోనూ రిపీట్...

రాష్ట్రంలో, దేశంలో ఎగిరేది కాంగ్రెస్ జెండాయే
కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-గణపురం

కర్ణాటక ఎన్నికల ఫలితాలే తెలంగాణలోనూ రిపీట్ అవుతాయని, వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో, దేశంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ పార్టీయే నని టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాల ఆవరణలో పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. ఇటీవల విడుదలైన కర్ణాటక ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ప్రజల్లో ఉత్సాహం నింపారని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏం ప్రగతి సాధించారని దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, స్టేట్ ఓబీసీ సెల్ కో-ఆర్డినేటర్ ఒరంగంటి శంకర్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ మండల తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, ఎంపీపీ కావటి రజిత - రవి, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, గణపురం మండల మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వర్ రావు, గణపురం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఓరుగంటి కష్ణ, మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల రాజయ్య, బర్రకాయలగూడెం ఎంపీటీసీ కాలియ సాగర్, బుద్దారం, గాంధీనగర్ గ్రామాల సర్పంచ్‌లు గండ్ర ఆగమరావు, మాదం సుధాకర్, కాల్వ రామిరెడ్డి, సుంకరి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేహం ముక్కలైనా దేశాన్ని ముక్కలు కానివ్వం

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్



నవతెలంగాణ-గణపురం

దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో డివైఎఫ్ఐ మండల నాయకురాలు కవిత అధ్యక్షతన సమావేశం జరిగింది. శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ మతం పేరుతో ఉన్మాదాన్ని సృష్టిస్తూ మహిళ యువజన వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దేశంలో అల్లర్లు సృష్టించేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ హామీలు మరిచి యువకుల్ని ఉన్మాదులుగా తయారు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిజ్ భూషణ్ సింగ్ కి మద్దతుగా నిలబడి దేశంలో ఉన్మాద బీభత్సాన్ని సృష్టిస్తూ దేశ ప్రజల్ని భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. బీజేపీ ఉన్మాదాలను యువజనులు ఎండగట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తిప్పికొట్టేందుకు యువజనులను సమైక్యత వైపు నడిపేందుకు చైతన్యం చేస్తామని అన్నారు. డివైఎఫ్ఐ చేసే పోరాటాలలో యువజనులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి హకీమ్ మండల నాయకులు కవిత, స్వాతి, సునీల్. రాజేష్, మల్లేష్, లావణ్య స్రవంతి, భాగ్య పాల్గొన్నారు.

కౌలు రైతు కష్టాలు తీరేది ఎన్నడు.. ?



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతుల కష్టాలు తీరడం లేదు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎలక్షన్ల హామీలో భాగంగా, ఒక రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి గొప్పలు చెప్పుకున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం 35వేల వరకు మాత్రమే మాఫీ అయింది. బ్యాంకు వారు రుణాలు ఇవ్వడం లేదు. పైగా తీసుకున్న అప్పుకు వడ్డీ కట్టమని రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఇక కౌలు రైతు కష్టాలు వర్ణణాతీతం.

మండలంలో 19 గ్రామాలు 5 అనుబంధ గ్రామాలు ఉన్నాయి. అందులో 22వేల ఎకరాల వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి ఉంది. ఇందులో 14 ఎకరాల పైచిలుకు వరి పంట వేస్తారు. నాలుగు వేల ఎకరాల్లో పత్తి పంట వేస్తారు. మిగతా మామిడి తోటలు, కూరగాయలు, ఇతర ధాన్యం పంటలు వేస్తారు. మొత్తంగా 11,500 మంది రైతులు ఉండగా, ఇందులో 500 మంది కౌలు రైతులు ఉంటారు. ఎకరా భూమి కౌలుకు పదివేల రూపాయల నుండి, 30 వేల రూపాయల వరకు కౌలు చెల్లిస్తారు. నీరు సమృద్ధిగా ఉండి రెండు పంటలు పండితే, ఎకరాకు 30000 రూపాయలు, నీరు లేక వర్షాధారం పై ఆధారపడి పండిస్తే ఎకరాకు పదివేల నుండి 15 వేల వరకు భూ యజమానికి చెల్లిస్తున్నారు. కానీ, పంట నష్టపోతే నష్టపరిహారం భూ యజమానికే చెందుతుంది. రైతుకు రావడం లేదు. భూ యజమానులు సైతం కౌలుకు ఇచ్చినట్టు అగ్రిమెంట్ ఇవ్వడం లేదు. రైతులు ఒక ఎకరం వరి పంట పండించాలంటే సుమారు ఎకరాకు రూ.30వేల నుంచి రూ.35 వేల ఖర్చు వస్తుంది. ఎంత లేదన్న ఎకరాకు 30 బస్తాల దిగుబడి వస్తే 21 క్వింటాళ్ల వరి ధాన్యం వస్తుంది. 2060 రూపాయల చొప్పున 21 క్వింటాళ్లకు రూ.43,200 వస్తున్నాయి. ఇందులో రైతు కుటుంబం 150 రోజులపాటు శ్రమ చేస్తేనే, అన్నీ అనుకూలించినప్పుడే పంట చేతికి వస్తుంది. పెట్టుబడి పోను కనీసం రైతన్న కూలి కూడా గిట్టడం లేదు. సంవత్సరంకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 రూపాయల బోనస్ ప్రకటించి చేతులు దులుపుకుంటున్నాయి. గతంలో వామపక్ష పార్టీలు యూపీఏలో భాగస్వామ్యం ఉన్నప్పుడు స్వామినాథన్ కమిటీ సిఫారసు మేరకు, వరి ధాన్యం క్వింటాల్కు 2800 చెల్లిస్తేనే గిట్టుబాటు అవుతుందని కమిటీ సిఫారసు చేసింది. కానీ స్వామినాథన్ కమిటీ సిఫారసు తుంగలో తొక్కారు. 50 రూపాయలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటుంది. ఏదేమైనా రైతులకు రైతుబంధు పేరిట ఎకరాకు పదివేలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటోంది. గతంలో పంట నష్టపోతే ఇన్పుట్ సబ్సిడీ కింద రైతుకు ఎంతో కొంత నష్టపరిహారం అందించేవారు. ప్రస్తుతం 9 సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు ఏ రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. రుణమాఫీ కాలేదు. ఎరువుల బస్తాలు మూడు రెట్లు పెరిగినప్పటికీ ధాన్యం రేటు మాత్రం సంవత్సరానికి 50 రూపాయలు మాత్రమే పెరుగుతున్నాయి. రైతుబంధుతో పాటు ధాన్యం పండించిన ప్రతి రైతన్నకు క్వింటాల్‌కు బోనస్ రూపకంగా రూ500 వరకు ప్రకటిస్తే రైతులకు మేలు జరుగుతుందని రైతులు కోరుతున్నారు.



అపూర్వం... ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - శాయంపేట

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో 2001-02 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం హనుమకొండలోని ల్యాండ్ మార్క్ హోటల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులందరూ ఒకే వేదికగా కలుసుకొని తమ చదువుకున్న రోజుల్లో గడిపిన చిన్ననాటి మధురస్మృతులను గుర్తుకు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన గురువులు మామిడి రమేష్, సామల రామ్మూర్తి, బాసాని కోటి, చకిలం సూర్య ప్రకాష్, మార్త వేణును శాలువా మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొండ బత్తుల సతీష్, ఈగ దేవేందర్, క్యాతం వెంకటరమణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

2కే రన్ విజయవంతం చేయాలి

ఎస్సై తోట మహేందర్

నవతెలంగాణ - చెన్నారావుపేట

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జూన్12న నర్సంపేట పట్టణంలో నిర్వహించే 2కే రన్‌లో చెన్నారావుపేట మండలం నుండి యువకులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఐ తోట మహేందర్ ప్రకటనలో తెలిపారు. మండల పరిధి ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు,యువకులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజలు అందరూ అధిక సంఖ్యలో నర్సంపేట పట్టణంలోని నెక్కొండ సెంటర్‌కు చేరుకోవాలని అన్నారు.

టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడిగా సుమన్

నవతెలంగాణ - కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే ఐ జే యు ఉపాధ్యక్షులుగా అక్షిత జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఈర్నాల సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఐజేయు ద్వితీయ మహాసభ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ఎన్నికల నిర్వహించగా మండలంలోని గారెపల్లి గ్రామానికి చెందిన సుమన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి కాంట్రాక్ట్ యూనియన్ బిల్డింగ్‌లో జరిగిన సభలకు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, యూనియన్ రాష్ట్ర నాయకులు హాజరయ్యారు.



డ్యాన్సర్లకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని శ్రీఉమాచంద్రశేఖరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం 'జాగరణ' సందర్భంగా ఉపవాసకుల ఉల్లాసం కొరకు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో నత్యాలు చేసిన డాన్సర్లకు మండలంలోని కమలాపురంకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారి నల్లూరి పద్మారావు ప్రత్యేకమైన దుస్తులను అందజేశారు. ఆదివారం ఆలయ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పద్మారావు హాజరై డాన్సర్లకు సుమారు 10 వేల విలువ చేసే దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు విస్సావజ్జల నరేష్ శర్మ వర్తక సంఘం అధ్యక్షుడు, ఆలయ ధర్మకర్త కొమరగిరి కేశవరావు, సభ్యుల చాద మల్లయ్య, కల్లెబోయిన సురేష్, పూర్ణ చందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు మామిడి నర్సింహస్వామి సతీమణి పద్మ, సీనియర్ నాయకులు గుర్రం రాజేందర్ గౌడ్, రేగూరి లక్ష్మారెడ్డి, తక్కెళ్లపెల్లి సారంగపాణిలు వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొంది స్వగృహాలకు వచ్చారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం వారి ఇంటికి వెళ్ళి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, డాక్టర్ జన్నయ్య, మార్క సమ్మయ్య అకుల తిరుపతి, రత్నం రవి, తంగెళ్లపెల్లి వెంకట్, చాంద్ పాషా, పులిగిల్ల సమ్మయ్య, మార్త శ్రీను, సూర్యదేవర కార్తీక్, పోట్ల కిష్టయ్య తేలు రామచంద్రు, హరిప్రసాద్, పాశికంటి రామకష్ణ, సన్ని, మధు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

నేటి ప్రారంభోత్సవాలు వాయిదా

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని జోగంపల్లి కొప్పుల గ్రామాల మధ్య బ్రిడ్జి, కొప్పులలో ఎస్సీ కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాలు సోమవారం నిర్వహించాల్సి ఉండగా, వాయిదా వేసినట్లు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుసుమ జగదీష్ గుండె పోటుతో బాధపడుతూ మరణించడంతో, హఠాత్ మరణానికి సూచికగా, సంతాపం ప్రకటిస్తూ మండలంలో జరగవలసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పర్యటన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు గమనించాలని కోరారు.

గాలి దుమారం బీభత్సం



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో శనివారం సాయంత్రం వీచిన గాలి దుమారం బీభత్సంకు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. కుదురుపల్లి గ్రామంలో పిడుగుపాటుకు సల్ల సమ్మయ్యకు చెందిన బర్రె మత్యువాత పడింది. ఇదే గ్రామానికి చెందిన చల్లా రాజిరెడ్డి, చల్లా చిన్నరామిరెడ్డి ఇంటి రేకులు ఎగిరిపడ్డాయి. సుమారు రూ.6 లక్షలు నష్టం జరిగినట్టు, సమ్మయ్యకు చెందిన బర్రె మృతిచెందడంతో రూ.40 వేలు నష్టం జరిగినట్టు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ సమ్మయ్య మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కేసీఆర్ మాయమాటలు నమ్మొద్దు

నవతెలంగాణ-మల్హర్‌రావు

సీఎం కేసీఆర్ మాయ మాటలు ప్రజలు నమ్మొద్దని, నమ్మి మల్లి మోసపోవద్దని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంకో ఆరు నెలల్లో ఎన్నికలు ఉన్నాయని, కాబట్టి టిఆర్ఎస్ అంటే ఎవ్వరు కూడా ఓట్లు వేయరని టీఆర్ ఎస్ పార్టీని కాస్త పేరు మార్చి బిఆర్ఎస్ పార్టీని పేరు పెట్టుకుని,మల్లోసారి అధికారంలోకి రావడానికి కొత్త కొత్త పథకాలతో ప్రజల్లోకి వస్తున్నాడని చెప్పారు.గతంలో ప్రకటించిన పథకాల్లో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు.బంగారు తెలంగాణ అప్పుల, బ్రమల తెలంగాణగా మార్చినట్లుగా ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల్లో దళితున్ని ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూం ఇల్లు,రైతులకు ఋణ మాఫీ,మూడు ఎకరాల భూమి, పంట నష్టపోయిన రైతులకు పరిహారం, కేజీ టూ పీజీ విద్య తదితర హామీలు అకటకెక్కాయన్నారు. నిత్యావసర సరుకులకు అధిక ధరలు పెంచి ప్రజల నుండి డబుల్ వసూల్ చేస్తు అభివృద్ధి అని చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మద్దన్నారు.



మల్హర్‌లో కానరాని బడిబాట ?

నేటి నుంచి ప్రారంభం కానున్న పాఠశాలలు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న విద్యాశాఖ

ఆందోళనలో విద్యార్థులు,తల్లిదండ్రులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

బడిడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఇంగ్లీష్ మీడియం విద్యాబోధనపై ప్రజల్లో అవగాహన కల్పించి బడి బయట పిల్లల్ని బడిలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఈ నెల 3 నుంచి 17 వరకు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించింది. ఈ నేపథ్యంలో మండలంలో నామమాత్రంగానే తప్పా ఎక్కడ ఈ కార్యక్రమం కొనసాగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.బడిబాట నిర్వహించాల్సిన మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఏటా ఒక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడటం పరిపాటిగా మారింది.దీంతో ప్రయివేటు పాఠశాలల్లో చదివియ్యలేని నిరుపేద విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.ఇందుకు తోడుగా పాఠ్యపుస్తకాలు సైతం పాఠశాలలకు ఇంకా చేరలేదు నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వాల్ పోస్టర్లు,కరపత్రాలు ముద్రించి గ్రామాల్లో పంచుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, నాణ్యమైన విద్యపై అవగాహన చేయాలి.కానీ మండలంలో ఐదు జిల్లా పరిషత్,ఒక మోడల్ పాటశాల,ఒక కస్తూర్బా ఆశ్రమ పాఠశాల,24 ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కడ కానరాలేదు.

బడిబాట లక్ష్యాలు ఇవిగో..

బడిడు పిల్లలను గుర్తించి సమీప పాఠశాలల్లో నమోదు చేయడం.ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం, గుణాత్మక విద్యను అందించడం. సమాజ బాగస్వామ్యంతో పాఠశాలలను బలోపేతం చేయడం. అంగన్ వాడి కేంద్రాల్లో ఐదేళ్ల పిల్లలను గుర్తించి సమీప పాఠశాలల్లో చేర్పించడం. విలేజీ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్ డెట్ చేయడం. 5 నుంచి 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత తరగతుల్లో చేర్పచడం. తక్కువ విద్యార్థులు నమోదు ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక ప్రణాళిక ద్వారా తల్లిదండ్రుల బాగస్వామ్యంతో నమోదు పెంచడం. బడిడు పిల్లలను గుర్తించి వయసుకు తగిన తరగతిలో నమోదు చేయడం. బాలిక విద్యా ప్రాముఖ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని పాఠశాలల్లో చేర్పించడం.

రోజు వారీ కార్యక్రమాలు ఇలా..

బడిబాట ప్రారంభం 3 నుంచి 9వ తేది వరకు అన్ని గ్రామాల్లో అవాస ప్రాంతాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల కమిటీ సభ్యుల ఇంటింటా ప్రచారం, ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు పంపిణీ, బడిడు పిల్లల్ని బడిలో చేర్పించడం, ప్రత్యేక అవసరాలున్న పిల్లల్ని గుర్తించి వారిని భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 12న మన ఊరు-మన బడి కార్యక్రమం నిర్వహించడం. పాఠశాలలను మామిడి తోరణాలు, ముగ్గులతో అలంకరించి పండుగ వాతావరణం కల్పించడం. విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్వాగతం పలకడం. 13న విద్యార్థులకు అక్షరాస్యత, విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాన్ని పెంపొందించెందుకు నిర్వహించే తొలిమెట్టు కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన. 14న బాలసభ, పాఠశాల స్థాయిలో పిల్లల కమిటీలు, క్లబ్ లు ఏర్పాటు. 15న ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి వారిని భవిత కేంద్రాల్లో చేర్పించడం.బాల కార్మికులు లేరని నిర్దారించుకోవడం. 16న పాఠశాలల్లో ఆంగ్లమాద్యమంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాన కల్పించడం. 17న పదోవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను పాఠశాలలకు ఆహ్వానించి ఉన్నత విద్య, వారి భవిష్యత్ పై అవగాన కార్యక్రమాలు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన చదువుల్లో, క్రీడల్లో ప్రతిభ విద్యార్థులకు సన్మానాలు ఉంటాయి.





జెడ్పీ చైర్మన్ జగదీష్ మృతి బాధాకరం

కంటతడి పెట్టిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ ఒక విప్లమోద్యమ కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు కుసుమ జగదీష్ మరణం తీవ్రంగా కలిచి వేసిందని, రాజకీయాలకు అతీతంగా అభివద్ధి మీదే మేమిద్దరం కూడా దష్టి పెట్టే పని చేశామని ఏ రోజు కూడా వ్యక్తిగత దూషణలకు గానీ విమర్శలకు గాని పోలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఆదివారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందిన జడ్పీ చైర్మన్ జగదీష్ పార్థివదిహానికి నివాళులర్పించిన అనంతరం సీతక్క మాట్లాడారు. విప్లవ ఉద్యమ జీవితం నుంచి వచ్చి అనేక కష్టాలు పడి పోరాలతో చేస్తున్న క్రమంలో ఎన్కౌంటర్ వరకు వెళ్లి బతికి వచ్చాడని ఇది పునర్జన్మ అని లేకుంటే ఎప్పుడో చనిపోయేవాడినని చాలాసార్లు తనకు చెప్పినట్టు గుర్తుచేశారు. ఏదేమైనా అధికారం ప్రతిపక్షం అనో బేధాబిప్రాయాలు లేకుండా కుట్రలు కుతంత్రాలు లేకుండా ములుగు జిల్లా అభివృద్ధి కోసం అన్నాచెల్లెళ్లలాగానే కలిసి పని చేశామని అన్నారు. ములుగు జిల్లాలో కూడా అందరం సంతాపదినాలుగా పాటించి ఆయన మృతికి నివాళులు అర్పించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా జగదీష్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ పటేల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘన నివాళులర్పించిన పలువురు

ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆదివారం బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందగా ఆయన స్వ గ్రామమైన ములుగు జిల్లాలోని ములుగు మండలం లోని మల్లంపల్లి గ్రామంలో ఆయన పార్థివ దేహానికి జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు చైర్మన్లు నివాళులర్పించారు. జిల్లా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, రాష్ట్ర రైతుబంధు అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు సీతక్క, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, చైర్మన్లు ఏరువా సతీష్ రెడ్డి, వీరముల ప్రకాష్, జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, ఎటూర్ నాగారం హెచ్చిఏపిఓ అంకిత్, జెడ్పిటిసిలు ఎంపీపీలు మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

గండ్ర దంపతుల ఘన నివాళి

శాయంపేట : ములుగు జిల్లా జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ వరంగల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. జగదీష్ స్వగ్రహం మల్లంపల్లిలో ఆయన పార్థీవ దేహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మండల ప్రజల ఘన నివాళి

మంగపేట : ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కుసుమ జగదీష్ మృతిపట్ల మండల ప్రజలు ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, సొసైటీ చైర్మన్ తోట రమేష్, సీనియర్ నాయకులు పచ్చా శేషగిరి రావు, సామ మోహన్ రెడ్డి, వత్సవాయి శ్రీదర్ వర్మ, రాజు యాదవ్ తదితరులు ఆయా గ్రామాల్లోని అమరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. కుసుమ జగదీశ్ ఆకస్మిక మరణం జిల్లా ప్రజలకు తీరని లోటని అన్నారు.

గోవిందరావుపేట : గుండెపోటుతో మతి చెందిన జిల్లా పరిషత్తు చైర్మన్ కుసుమ జగదీష్ కు మండల వ్యాప్తంగా ఆదివారం ప్రతి గ్రామంలోనూ జోహార్లు పలికారు. చల్వాయి పస్రా గోవిందరావుపేట మచ్చాపురం 163వ జాతీయ రహదారి వెంట కుసుమ జగదీష్ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పూలదండలు వేసి అశ్రు నయనాల మధ్య నీరాజనాలు పలికారు. ఉదయం పూట జగదీష్ మరణ వార్త దావనంలా వ్యాపించడంతో ప్రజల్లో నిస్సహాయత చోటు చేసుకుంది. దుఃఖ పూరిత వదనాలతో అన్న వార్త నిజమేనా నమ్మాలా వద్ద అన్న సందిగ్ధంలో చాలాసేపు కొట్టుమిట్టాడారు. మండల ప్రజానీకంతో జగదీష్ అన్నకు ఉన్న సంబంధాలు సాధారణమైనవి కావు. వార్త వినగానే భారీ ఎత్తున కార్యకర్తలు ఇతర పార్టీల నాయకులు రాజకీయాలను పక్కన పెట్టి మానవతా దక్పథంతో జగదీష్ అన్నను కడసారి చూసేందుకు మల్లంపెల్లికి భారీగా తరలి వెళ్లి నివాళులు అర్పించి వచ్చారు.



జగదీష్ పేరు మీద మండలం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - ములుగు



ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, అకాల మరణం మల్లంపల్లి ప్రజానీకానికి తీరని లోటుగా మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు అన్నారు. ఉద్యమకారుడిగా తెలంగాణ వాదిగా యువతకు స్ఫూర్తిగా నిలిచిన జగదీష్ నిరంతర కషి పట్టదాలతో, అంచలంచలుగా, ఎదగారన్నారు. తన సొంత గ్రామమైన మల్లంపల్లిని మండలం గా ఏర్పాటు చేసుకోవాలన్న తపన ఆయనలో ఎప్పుడూ ఉండేదన్నారు. ములుగు సభలో ముఖ్యమంత్రి ద్వారా మండల ఏర్పాటు, అంశాన్ని హామీగా ఇచ్చేందుకు తెర వెనుక చాలా కష్టపడ్డారని, మొన్నటికి మొన్న ములుగు లో జరిగిన ఆత్మీయ సభలో కూడా, కేటీఆర్ ద్వారా మల్లంపల్లి మండల అంశం మరోసారి ప్రస్తావించడం కోసం కృషి చేశారన్నారు. వారి చిరకాల కోరిక అయిన మల్లంపల్లి మండలం, తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి, మండలం ఏర్పాటు చేసి, తద్వారా ఘనమైన నివాళులు, అర్పించినవారు అవతామని అన్నారు. సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, ఎడ్ల అనిల్ రెడ్డి,కానుగంటి సతీష్,గాజు అజయ్, కుక్కల సంపత్, అల్లపురాజు,బక్కి నాగరాజు,జింక వేణు, భాష బోయిన సురేష్, నాయకుల శేఖర్, పోనుగంటి రవి, తూర్పాటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్ హఠాన్మరణం బాధాకరం

హనుమకొండ చౌరస్తా : బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, కుసుమ జగదీష్ హఠాన్మరణం బాధాకరమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. హనుమకొండ లోని అజార్ హాస్పిటల్‌లో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంతో బాధతో నిన్న మొన్నటి వరకు కలివిడిగా తిరిగిన జగదీష్ మరణం తనకు దిగ్భ్రాంతిని కలిగించింది అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా జగదీష్ తనను కలిసినప్పుడల్లా ములుగు ప్రాంత అభివృద్ధికి కావాల్సిన నిధుల గురించే అడిగేవారని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

మల్లంపల్లిలో నేడు అంత్యక్రియలు

ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, జెడ్పీచైర్మన్ కుసుమ జగదీష్ హఠాన్మరణం మన ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీకి, ప్రజా ప్రతినిధులకు, ములుగు జిల్లా ప్రజలకు తీరని లోటు వారు మన మధ్య ఉన్నప్పుడు ప్రతి నిమిషం ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడ్డారు. వారు ఉద్యమంలో ఎంతో చురుకైన పాత్ర పోషించారు. ఈరోజు వారు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని పంచాయతీరాజ్, నీటి సరాపరల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. నేడు వారి స్వగ్రామం ములుగు జిల్లా అడవి మల్లంపల్లిలో ఉదయం 8:30 గంటలకు జరగబోయే అంత్యక్రియలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ తో పాటు అందరూ హాజరు కావాలని కోరారు.

నేటి నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ- హనుమకొండ

ఈరోజు నుండి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతాయని పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోపాల్ తెలిపారు. ఇంటర్ పరీక్షలు ఈరోజు నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మరియు మధ్యాహ్నం 2. 30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష జరుగుతాయని తెలిపారు. దీనికి గాను జిల్లాలో మొత్తం 38 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 07, ప్రభుత్వ యాజమాన్య జూనియర్ కాలేజీలు 4 మరియు ప్రైవేటు జూనియర్ కాలేజీలో 27 ఏర్పాటు చేశామని తెలిపారు.మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు12084 మంది, ఒకేషనల్ విద్యార్థులు 344 మొత్తం 12,428 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు 3859, ఒకేషనల్ విద్యార్థులు 201 మొత్తం 4060 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని మొదటి రెండవ సంవత్సరం విద్యార్థులందరూ కలిపి 16, 488 మంది విద్యార్థులు 38 పరీక్ష కేంద్రాలలో 38 చీఫ్ సూప రెండేట్లు, మరియు 38 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు నియమించామని తెలిపారు ఈ పరీక్షలు పర్యవేక్షించడానికి రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు ఏర్పాటు చేశామని మరియు మూడు సెట్టింగ్స్ టీములు ఏర్పాటు చేశామని పరీక్షలు నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు కల్పించామని విద్యార్థి ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విజ్ఞప్తి చేశారు.

నేటి నుండి పాఠశాలలు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

గత ఏప్రిల్ నెల 24వ తేదీ నుండిజూన్ 11 వరకు ప్రభుత్వ పాఠశాలలకువేసవి సెలవులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతోపాటు నేటి నుండిమళ్లీ పాఠశాలలో పునర్ ప్రారంభం అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ప్రారంభం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పినప్పటికీ లక్ష్యం నేరవేరే పరిస్థితిలేదు. మహాదేవపూర్ పలిమల ఉమ్మడి మండలాలకు 40 పాఠశాల ఉండగా 4000 విద్యార్థులు ఉన్నారు. వీరికి ప్రతి తరగతికి సగం సగం పుస్తకాలువచ్చినట్టు అందులో కొన్ని తరగతులకు ఇంగ్లీష్ , మరికొన్ని తరగతులకు తెలుగు ఇతరపుస్తకాలు రాలేదని తెలిసింది. రెండు మండలాలు కలిసి20వేలకు పైన పుస్తకాలు రావాల్సి ఉండగా 11000 పుస్తకాలు మాత్రమే వచ్చినట్టు సమాచారం. స్కూల్ యూనిఫామ్ మాత్రం మండల గ్రామ సమైఖ్యకు ఇవ్వడం జరిగిందని, వారం రోజుల్లో ఇస్తారని సమాచారం. ఎండలు తీవ్రత దృష్ట్యా వేసవి సెలవులు మరో 10 రోజులు పెంచాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కోరుతున్నారు.

జూన్ 21 నుంచి యోగా శిక్షణ ఆరోగ్య అవగాహన

శ్రీ గురు యోగాలయం వ్యవస్థాపకులు శివ కృష్ణ

నవతెలంగాణ- ములుగు

9 వ అంతర్జతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 నుంచి ములుగులో 9 రోజుల పాటు ఉచితంగా యోగా శిక్షణ ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు యోగాలయం వ్యవస్థాపకులు కె శివ కృష్ణ ఆదివారం తెలిపారు. శ్రీ గురు యోగాలయం ఆధ్వర్యంలో ఈ నెల తేదీ 12 జూన్ నుండి 20 జూన్ వరకు 9 రోజులు ఉచిత యోగా కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సాయంత్రం 6 నుండి 7 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. 9 రోజుల యోగా శిక్షణలో పలు ఆరోగ్య సమస్యలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని మన ములుగు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రధమ కర్తవ్యంగా భావించాలని కోరారు.



మన ఊరు మనబడిలో అధికారుల భాగస్వామ్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో అధికారుల భాగస్వామ్యం భేష్ అని పస్రా గ్రామ ప్రజలు అన్నారు. పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ గతంలో వర్షం పడితే బురద బురదగా ఉండేది. విద్యార్థులు నడవడానికి ఇబ్బందిగా ఉండేది. ఆడుకోవడానికి అనుకూలంగా ఉండేది అసలే కాదు. రెండు రోజులుగా జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య ఆదేశానుసారం స్థానిక తహసిల్దార్ అల్లం రాజకుమార్ తాహసిల్దార్ సత్యనారాయణ మన ఊరు మనబడి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ములుగు తహసిల్దార్ సత్యనారాయణ ములుగు నుండి ఎనిమిది టిప్పర్లను పంపించగా స్థానిక తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఆర్ఐ రాజేందర్ వీఆర్ఏలు మండలంలోని చల్వాయి గౌరారం చెరువు నుండి సుమారు 40 టిప్పర్ల మట్టిని తరలించారు. వెంటనే డోజర్ సహాయంతో లెవెల్ చేస్తూ పాఠశాల ఆవరణ రూపురేఖలను మారుస్తున్నారు. అధికారుల పనితీరును చూసి ప్రజలు హర్షద్వానాలు పలుకుతున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 90 శాతం పాఠశాలలు వర్షాకాలంలో నీటిమయం అవుతూ విద్యార్థులకు ఇబ్బందులను కలిగిస్తున్నాయి. పాఠశాలలు మెరుగుపడితే సామాన్య కుటుంబీకుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివేందుకు ముందుకు వస్తారని పలువురు అంటున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తయారవుతున్నాయనడానికి ఇది ఒక నిదర్శనంగా మండలంలో నిలువనుంది.

పరకాలలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని దుర్గంపేట వద్ద ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గ పూర్వ బీజేపీ సీనియర్ కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. కేంద్ర సహకార శాఖ ఈశాన్య రాష్ట్రాల అభివద్ధి శాఖ సహాయ మంత్రి బిఎల్ వర్మ పాల్గొని మాట్లాడారు. పార్టీకి సీనియర్ కార్యకర్తలు బలమైన పునాదిగా ఉండడం వల్లనే ఈ రోజు బిజెపి అజేయా శక్తిగా ఎదిగిందని అన్నారు. పార్టీకి సీనియర్ కార్యకర్తలు చేసిన సేవ మరువలేనిదని అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో బిజెపి గెలుపు కొరకు అదే స్ఫూర్తితో నేటి యువ నాయకత్వం పనిచేయాలని అన్నారు. అంతే సమన్వయంతో కలిసికట్టుగా పని చేసినట్లయితే పరకాలలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మురళీధర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ,పరకాల ఇంచార్జ్ విజయ చందర్ రెడ్డి, ఒంటేరు జయపాల్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో 1990-91 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అపురూప ఘట్టాన్ని ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సంగీత విభావరి వారి స్నేహ గీతాలు ఆకట్టుకున్నాయి. గురు శిష్యులు ఒకే వేదికపై అదే పాఠశాలలో కలుసుకొని ఆనాటి రోజులను గుర్తుచేసుకున్నారు. నాటి గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. పూర్వ విద్యార్థి మాడు గుల చెంద్రశేఖర్ శర్మ, విశ్రాంత ఉపాధ్యాయులు అంకన్న, సత్యనారాయణ రెడ్డి, సోమ వెంకటేశ్వర్లు మాట్లాడారు. మహాదేవపూర్ హైస్కూల్ ఏర్పడి 60ఏండ్లు అవుతుందని,5 మండలాలకు చెందిన 7వేల మంది విద్యార్థులు ఇదే పాఠశాలలో చదువుకున్నారని,డైమండ్ జూబ్లీ ఉత్సవాలు జరువుకుంటున్న పాఠశాల ఏదైనా ఉందంటే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మహదేవపూర్ ఒక్కటే ననిఅన్నారు. పాఠశాల కు ఏదైనా చేస్తే మీ జ్ఞాపకంగా మిగిలిపోతుందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి తోడ్పాటు అందించాలని జడ్పీటీసీ గుడాల అరుణ అన్నారు. పేద విద్యార్థుల చదువుకు సాయపడేలా ఏదైనా కార్యక్రమం తీసుకోవాలని శుభాష్ యూత్ క్లబ్ అధ్యక్షులు బాబోద్దీన్ అన్నారు. ఉపాధ్యాయులు పౌల్ట్రీ దేవేందర్,విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు తన్నీరు అంకమ్మ,వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు పెండ్యాల అనీల్ పాల్గొన్నారు.

ఆధారాలు లేని ఆరోపణలు చేయొద్దు

నవతెలంగాణ- గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో జరిగిన చోరీ ఘటనపై అధికారులు అధికారుల కుటుంబ సభ్యులను బాధ్యులు చేస్తూ ఆధారాలు లేని ఆరోపణలు చేయొద్దని తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ టి ఎస్ పి ఈ ఏ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. స్టోర్స్ లో జరిగిన చోరీపై నిరాధారమైన ఆరోపణలు. చేయడం జరిగిందని స్టోర్స్ లో జరిగిన చోరీ సంఘటనకు సంబంధిత అధికారులకు ఎలాంటి సంబంధం లేదని అదేవిధంగా ప్లాంటుతో ఎలాంటి సంబంధం లేని కుటుంబ సభ్యుల పాత్ర వుందని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వారి వ్యక్తి గత ప్రతిష్ఠకు భంగం కలిగించ వద్దన్నారు. కెటిపిపి స్టోర్ లో జరిగిన చోరిపై విద్యుత్ సౌదా విజిలెన్స్ గణపురం పోలీసుల ఆద్వర్యం లో విచారణ జరుగుతుందని త్వరలో దోషులు ఎవరో తేలిపోతుందన్నారు. పోలీసుల విజిలెన్స్ విచారణ పూర్తి అయ్యే వరకు నిరాధారమైన ఎ ఆరోపణలు చేయొద్దని ఇంజనీర్స్ అసోసియేషన్ కమిటీ పేర్కొంది

బీఆర్ఎస్‌లో చేరిన యువ నేత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

ఊరంతా వెలసిన ఫ్లెక్సీలు

నవతెలంగాణ-దేవరుప్పుల



వివిధ రకాల సేవా కార్యక్రమాలు చెస్తు మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్న యువకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ భారీ జన సందోహం మధ్య బిఆర్ఎస్ పార్టీలో ఆదివారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా 500 వందల కిలోల భారీ గజమాలతో మంత్రికి వేసి కేరళ డప్పు వాయిద్యాలు, ఆడపడుచుల బోనాలు,బతుకమ్మ,ఒగ్గు కళాకారులు, డప్పుచప్పుళ్ల మధ్య మంత్రికి అంగరంగ వైభవంగా ఘన స్వాగతం పలికారు బబ్బూరి యువసేన యువకులు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లా డుతూ యువనేత,యువ కెరటం,సామాజిక కార్యకర్త, సహాయం కోసం వెళ్లిన వారికి వెంటనే కాదన కుండా,లేదనకుండా, ఆదుకునే అభయ హస్తం గౌడ జిల్లా ముఖ్య యువ నాయకులు,గౌడ ముద్దుబిడ్డ, ప్రముఖ వ్యాపారవేత్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అందరూ ఊహించినట్టుగానే రాజకీయాల్లోకి రావడం శుభపరిణామం. మండల నాయకులు శ్రీకాంత్ గౌడ్‌కు సహకరించాలని పని చేసే వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజిఎస్ రాష్ట్ర చైర్మన్ అందె యాకన్న,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్,ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం,జెడ్పిటిసి పల్ల భార్గవి సుందర్ రామిరెడ్డి,సర్పంచ్ ఆకవరం సృజన పెద్దారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి నాయకులు విక్రమ్ రెడ్డి, నల్ల ఉమన్న,కారుపోతుల బిక్షపతి, తీగల సత్తయ్య,జలంధర్ రెడ్డి,తిరుమలేష్,పానుగంటి కృష్ణ,వంగ అర్జున్,కోతి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన : మంత్రి

నవతెలంగాణ-దేవరుప్పుల



సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే అగ్ర భాగాన ఉందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నమడూర్ నూతన గ్రామపంచాయతీ భవనాన్ని,పల్లె దవఖానకు ప్రారంభోత్సవం చేశారు. రాంబోజీ గూడెం చిన్నమడూర్ గ్రామాల మధ్య వాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు.పెద్దమడూర్ గ్రామంలో బస్తీ దవఖానకు శంకుస్థాపన చేసి నల్లకుంట తండా పెద్దమడూర్ గ్రామాల మధ్య ఉన్న వాగుపై 11 కోట్లతో నిర్మించబోయే నూతన బ్రిడ్జికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామాల్లో నిర్వహించిన కృతజ్ఞత సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పెద్దమడూర్ గ్రామానికి చెందిన సామాజిక యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో ఒగ్గు కళాకారులు కేరళ కళాకారులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాటాటలతో బతుకమ్మలతో డప్పు చప్పులతో మంత్రి ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కృతజ్ఞత సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 70 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని భారీ నీటిపారుల శాఖ మంత్రిగా ఉన్న పొన్నాల లక్ష్మయ్య గ్రామాలను ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పాలని అన్నారు. ప్రస్తుతం చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెద్దమడూర్ గ్రామాన్ని ఇప్పటి వరకు 32 కోట్లతో అభివృద్ధి చేశామని వివరించారు. అసత్య ప్రచారం చేస్తున్న విపక్షాల విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కోరారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కొత్త పాత అనే తేడా లేకుండా పార్టీలో ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరిచేసుకొని ప్రతి ఒక్కరు ఏకతాటిపై నడిచి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. మండలంలోని పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి విడుదలైన చెక్కులను మంత్రి ఎర్రబెల్లి లబ్దిదారులకు అందజేశారు. పెద్దమడూర్ సర్పంచ్ ఆకవరం సృజన పెద్దారెడ్డి, చిన్నమడూర్ సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు,ఎంపీటీసీలు గొడుగు సుజాత మల్లికార్జున్, పానుగంటి గిరి,బస్వ సావిత్రి మల్లేష్,జడ్పిటిసి పళ్ళ భార్గవి సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,పిఎస్సిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి,వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్, వంగ అర్జున్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గద్దం రాజు,మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్,ఆయా గ్రామాల సర్పంచులు పోతిరెడ్డి బ్లేతిన లీనారెడ్డి,గేమా నాయక్, రాజన్న నాయక్, మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నక్క రమేష్ , డైరెక్టర్లు అకవరం రవీందర్ రెడ్డి, కొత్త జలంధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కోర్టు ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండలోని డబ్బాల ప్రాంతంలోని హనుమాన్ దేవాలయానికి అనుకొని ఉన్న స్థలం వివాదాస్పదంగా మారింది. గతంలో ఈ స్థలం మాది అంటూ మాది అంటూ చాలామంది గొడవలు పడ్డారు. 10-6-2023న స్థానికంగా ఉన్న ప్రజలు వారికి మద్దతుగా కొంతమంది రాజకీయ నాయకులతో కలిసి ఆ ప్రాంతంలో చేపట్టిన నిర్మాణంలో ఉన్న పనులను అడ్డుకొని ఆడ ఏర్పాటు చేసిన షెడ్యూలను వైర్లను అన్నింటిని తొలగించడం జరిగింది. దానికి సంబంధించిన బిల్డర్ ప్రహ్లాద అనే వ్యక్తి హనుమకొండ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ స్థలాన్ని ఓనర్ నరసింహమూర్తి వద్ద నుండి లీజకు తీసుకోవడం జరిగిందని నేను అందులో నిర్మాణాలు చేపడుతుంటే కొంతమంది కావాలని అడ్డుకుంటున్నారని అన్నారు. దానికి సంబంధించిన పూర్తి పత్రాలు తన వద్ద ఉన్నాయని ఎవరైతే దీని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారో వారి వద్ద ఉన్న పత్రాలను తీసుకుని వచ్చి కోర్టు ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కొడకండ్ల

1990 91 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పొడిశెట్టి వీరస్వామి అనారోగ్యానికి గురై వారం రోజుల నుండి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తోటి మిత్రులు కలిసి ఆ కుటుంబానికి రూ.34 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వసంత, నిర్మల, విజయ, అంజలి, తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

సోమవారం 12 జూన్ 2023



కష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం

వికలాంగుల సంబరాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

దివ్యాంగుల పింఛన్ వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించడం దివ్యాంగ సమాజం మీద ప్రేమతోటి కాదని అది వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మందకష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగులు పోరాటాల ద్వారా సాధించుకున్న ఫలితమని VHPS మండల కన్వీనర్ గడ్డం సోమరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంద కష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తూ 33 జిల్లాల్లో ధర్నాలు, దీక్షలు, కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు, రాస్తారోకోలు, పలు డిమాండ్లు ప్రభుత్వం ముందు ఉంచి కొట్లాడడం ద్వారా ప్రభుత్వాన్ని కదిలించి సాధించుకున్న విజయమని హర్షిస్తూ వికలాంగులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం వికలాంగులు VHPS గౌరవ అధ్యక్షులు కుంటి వెంకటయ్య, గ్రామ అధ్యక్షులు బోయిని సాయిలు గౌడ్, ప్రధాన కార్యదర్శి గంగాదేవి లక్ష్మయ్య ముదిరాజ్, గట్టగళ్ళ యాదయ్య, గట్టగల్ల ఎల్లయ్య, మల్లయ్య కుర్మ, ఎల్లారెడ్డి, అదేవిధంగా MRPS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, MSP, MRPS జిల్లా నాయకులు నల్ల లాజర్ మాదిగ, సందేన రవీందర్ మాదిగ, MRPS మండల అధికార ప్రతినిధి అంతగాళ్ల మధు మాదిగ, మండల అధ్యక్షులు గుగ్గిల్ల సతీష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గండి సురేష్ మాదిగ, MSF మండల నాయకులు కొత్త సందీప్ మాదిగ, సీనియర్ నాయకులు కుంటి భీమయ్య, మేడ శ్రీనివాస్, నర్సింగ యాదయ్య, ప్యాట యాకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న కోలాటాల శిక్షణ...

నవతెలంగాణ- బచ్చన్నపేట

తెలంగాణ ప్రభుత్వం భాష సాంస్కతిక శాఖ మరియు పెరల్స్ ఆర్ట్ క్రియేషన్స్ సిద్దిపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో బోనాల కోలాటం శిక్షణ శిబిరం ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో పశువుల అంగడి పెద్దమ్మ దేవాలయం వద్ద కొనసాగుతుంది.ప్రధాన శిక్షకులుగా సుందరి సుంకరి, శరత్ సుంకరి శిక్షకులుగా ఏదుల మహేశ్వరి బడికే కవిత ఘటం స్వామి ఉన్నారు.ఈ శిక్షణలో బచ్చన్నపేట,ఆలింపురం మరియు ఆలేరు మండలం టంగుటూరు గ్రామాల మహిళలు శిక్షణ సమయంలో అందరికీ ఉచితంగా మంచినీటిని, బచ్చన్నపేట గ్రామ మహిళలకు ఉచితంగా చీరలు ఇస్తానని బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి తెలిపారు. అలాగే మహిళలందరికీ కోలలు ఉచితంగా అందిస్తానని ఎంపిటిసి పుష్ప బాలకిషన్ తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 15 రోజుల వరకు ఉంటాయని కోఆర్డినేటర్ జంగిడి సిద్దులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సిద్దులు, ఏనుగుల కనకయ్య ,సోమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు



కుమార్తె పెళ్లికి పెళ్లి పత్రిక అందించిన యాకనాదం

నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య గారిని స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జఫగడ్ మండలం లోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పులి యాకనాథం మర్యాద పూర్వకంగా కలుసుకొని వారి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లేష్, రాజు, ఎల్లయ్య గార్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రాగల్ల ఉపేందర్ మాదిగ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం ఆదివారం మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం MRPS మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపేందర్ ను సన్మానించుకోవడం జరిగిందిమాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ గ్రామ నాయకునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన తీరు అమోఘం. తన నిజాయితీ నిబద్ధతనే ఇంత పెద్ద నాయకునిగా ఎదగడానికి కారణమని జాతి పట్ల తనకున్న అంకితభావం తన నిలబెట్టిందని ఎన్నో ఆటుపోట్లు అవమానాలు అన్నింటినీ ఎదుర్కొని సమర్ధవంతంగా గత దశాబ్దనర కాలంగా మందకష్ణ మాదిగ వెంటే నడుస్తూ జాతి లక్ష్యమైన ఏబిసిడి వర్గీకరణ కోసం తన శ్రమను త్యాగం చేస్తూ ఉన్న రాగల్ల ఉపేందర్ మాదిగకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దక్కడం అంటే చాలా అభినందనీయం అతను మా లింగాల ఘనపూర్ మండలం అవడం మా మండలానికి గర్వకారణం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్ల లాజర్ మాదిగ %మీరా% జిల్లా నాయకులు సందెన రవీందర్ మాదిగ, లింగాలఘనపూర్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ళ సతీష్ మాదిగ మండల అధికార ప్రతినిధి అంతగల్ల మధు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి గండి సురేష్ మాదిగ , మండల కన్వీనర్ గడ్డం సోమరాజ్ లింగాలఘనపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ శ్రీనివాస్ తదితర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది. ఇంత పెద్ద స్థాయిలో పదవీ బాధ్యతలు అప్పజెప్పినటువంటి పేదల మహనీయుడు మంద కష్ణ మాదిగకి కృతజ్ఞతలు తెలుపారు.

తెలంగాణ రన్ విజయవంతం చేయాలి

ఎస్ ఐ నరేష్

నవతెలంగాణ-తరిగొప్పుల

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా 12 వ తేదీన పోలీస్ శాఖ వారి తరపున చేపట్టిన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.కావున ఉత్సాహం ఉన్న వాళ్ళు 8712685034 ఈ నంబర్ కి ఫోన్ చేసి వారి పేరు నమోదు చేసుకోవాలని పేరు నమోదు చేసుకున్న వారికి టీ షర్ట్ బహుమతి గా ఇవ్వడం జరుగతుందని స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిజేశారు..

సమస్యల వలయంలో సర్కారు విద్య

నత్త నడకన మన ఊరు మనబడి
పాఠశాలల పనులు
ఏండ్లు గడుస్తున్న ఎంఈఓ లేదు
35 పాఠశాలలకు వంట గదులు కరువు
ఆర్భాటమే తప్ప అమలు శూన్యం

నవతెలంగాణ-పాలకుర్తి





సర్కారు విద్య సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతుంది. మండలంలో 71 ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు ఉండగా 15 పాఠశాలలు విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు లేక మూతపడ్డాయి. మండలంలోని 35 పాఠశాలలకు వంట గదులు లేకపోవడంతో వంట తయారీకి నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడక తప్పడం లేదు. దుబ్బ తండా డి, పాఠశాల తో పాటు ముత్తారం దంతల గడ్డ తండకు నేటికీ మరుగుదొడ్ల నిర్మాణం లేకపోవడంతో విద్యార్థిని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 55 పాఠశాలల్లో 300 మంది ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉండగా 240 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారు. 60 ఉపాధ్యాయ పోస్టులు పి జి హెచ్ ఎం, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. మండలంలోని పాఠశాలల పర్యవేక్షణతో పాటు విద్యా శాఖను గాడిలో పెట్టాల్సిన ఎంఈఓ పోస్టు ఏండ్ల తరబడిగా ఖాళీగా ఉండడం గమనహరం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో మండలంలోని 24 పాఠశాలలు మంజూరు కాగా, కేవలం పిఎస్ వావిలాల, ఈరవెన్ను పాఠశాలలు మాత్రమే మన ఊరు మనబడి పనులను పూర్తి చేసుకున్నాయి. పూర్తి చేసుకున్న వావిలాల పాఠశాలను ఇటీవలే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. మిగతా 22 పాఠశాలల్లో మన ఊరు మనబడి అభివద్ధి పనులు నత్తనడకన సాగడంతో విద్యార్థిని, విద్యార్థిల చదువులకు ఇబ్బందులు తప్పడం లేదు. మన ఊరు మనబడి పథకంలో ఆర్భాటమే తప్ప అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. మండలంలో పాలకుర్తి, చెన్నూరు, బమ్మెర, గూడూరు, వల్మిడి, తొర్రూరు, వావిలాల, ధర్దేపల్లి ఉన్నత పాఠశాలలకు ఐ ఎఫ్ పి.వి పథకం లో డిజిటల్ బోర్డులు, టీవీలు మంజూరయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈనెల 3 నుండి 9 వరకు మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో 238 మంది విద్యార్థిని, విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని విద్యాశాఖాధికారి నోడల్ అధికారి ఎస్ యాకయ్య ఆదివారం తెలిపారు. మండలంలో విద్యాశాఖలో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లామని, నివేదిక సమర్పించామని ఆయన తెలిపారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులందరూ సమయపాలన పాటించి ఉత్సాహపూరితమైన వాతావరణంలో తెలంగాణ దశాబ్ది వారోత్సవాల్లో బడులను ప్రారంభించాలని కోరారు.

తెలంగాణలో దోపిడీ జరుగుతుంది

ప్రొఫెసర్ కూరపాటి

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడికి గురవుతుందనిప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణవిమర్శించారు. తెలంగాణ బచావో నినాదాన్ని ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విజయ ఫంక్షన్ హాల్ లో అక్కినపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ హాజరై మాట్లాడారు.కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ 9 సంవత్సరాల లోనే రాష్ట్రంలో 100 సంవత్సరాల దోపిడీ జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో 16 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ దొరల భూస్వాముల కార్పొరేట్ సంస్థల కాంట్రాక్టర్ల వశమైనదని ఆవేదన వ్యక్తం చేశారు.మద్య వ్యాపారం భూముల అమ్మకం రియల్ ఎస్టేట్ స్కీములు స్కాములు మొదలగు దందాలతో ప్రజల ఆస్తులను ప్రభుత్వ భూములను ప్రభుత్వ బడ్జెట్ను అధికార వర్గాలే దోపిడీ చేస్తున్నారు అన్నారు.అభివద్ధి అంటే గజ్వేలు సిరిసిల్ల సిద్దిపేట మూడు నియోజకవర్గాలకే గత తొమ్మిది సంవత్సరాల నుండి 50 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని తరలించారు ఆరోపించారు.ఆ మూడు నియోజకవర్గాల్లో విశ్వవిద్యాలయాలు మెడికల్ కాలేజీలు పాలిటెక్నిక్ కాలేజీలు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలు, రింగ్ రోడ్లు వేల కొలది డబుల్ బెడ్ రూములు మంజూరు చేశారన్నారు.జనగామ లాంటి వెనుకబడిన జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది అన్నారు. వరంగల్ఉమ్మడి జిల్లాను ఆరు ముక్కలు చేసి రాజకీయ చైతన్యాన్ని నిర్వీర్యం చేశారన్నారు. జనగామ లాంటి ఎప్పుడో ఎదిగిన పట్టణాన్ని మరింత వెనుకకు నెట్టారన్నారు. పాలకుర్తిలో ఏ అభివద్ధి లేకుండా 75 సంవత్సరాల లో రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే అత్యధికంగా వెనుకబడి పోయింది అని ఆవేదన వ్యక్తం చేసినారు.రాష్ట్రానికి ఐదున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ప్రతి సంవత్సరం 30 వేల కోటి రూపాయల వడ్డీని ప్రజల నెత్తిన మోపినారు అని విమర్శించారు.ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసి కేవలం ఒక కుటుంబ పాలన క్రింద నియంతత్వ పాలనకు పునాదులు వేసుకు న్నారు అని విమర్శించారు.ప్రాంతీయ పార్టీల పాలన లో ప్రజలు బానిసలు కావడం దోపిడి అణిచివేత మాత్రమే కొనసాగుతుందని 9 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ప్రజల అనుభవం తెలియజేస్తున్నది అన్నారు.మన పాఠశాలలు కళాశాలలు విద్యావిహీనమై క్షీణించిపోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది సంవత్సరాలలో మద్యం వ్యాపారం 10 రెట్లు పెరిగి 45 వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ప్రభుత్వానికి పేద ప్రజల నుండి కట్టించుకుంటున్నారు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల వేదిక నాయకుడు సోమరామూర్తి మాట్లాడుతూ జనగామలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఎలాంటి అభివద్ధి జరగలేదని, టెక్స్టైల్ పార్కు కొరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని వివరించారు. నాయకులు చెప్పిన మాటలు నీటి మూటలైనయని చేసిన వాగ్దానాలు గాలి మాటలైనయని తెలియజేశారు.బంగారు తెలంగాణ కేవలం నాయకులకే దక్కిందని ప్రజలకు నిత్యం అడుక్కునే ఆసరా పింఛన్లే మిగిలాయని ఎద్దేవా చేశారు. డాక్టర్ కే వీరస్వామి కాకతీయ విశ్వవిద్యాలయం మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల్లో పాలకులు, విద్యా వైద్య ఉపాధి ఉద్యోగ రంగాలను విస్మరించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినారని చైతన్యవంతమైన ఉద్యమకారులు విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలను చైతన్యం చేసి ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని హితవు పలికినాడు. సభలో శివరాత్రి దుర్గయ్య పిట్టల కుమారు, పండుగ అశోక్ తదితరులు ప్రసంగించారు.

మతుని కుటుంబాన్ని పరామర్శించిన ఇందిరా

నవతెలంగాణ లింగాలఘనపురం

మండలం వడిచర్ల గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సానిక బిక్షపతి ఇటీవల మరణించగా వారి స్వగహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ఘన్పూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆదివారం పరామర్శించారు.వారితోపాటు జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు లింగాజి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, లింగాల గణపురం మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్ , మండల ప్రచార కార్యదర్శి ఆంజనేయులు , మండల కార్యదర్శి భీమరాజు, వడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు పరశురాములు, మాజీ ఎంపీటీసీ సోమనరసయ్య, కానుగంటి కిష్టయ్య, గండి నరసయ్య, పళ్ళ సత్యం, ఉపేందర్ గారు సానిక మహేష్, యాదగిరి, జోగు ఎల్లయ్య ఎరకల రాములు, వడిచర్ల గ్రామ నాయకులు కార్యకర్తలు పరామర్శించారు

దాతల సహకారం అభినందనీయం

సర్పంచ్ నిర్మల చంద్రబాబు

గ్రామీణ పల్లెలకు దాతల సహకారం అభినందనీయమని సర్పంచు ముస్కు నిర్మల చంద్రబాబు అన్నారు. ఆదివారం మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన అడ్వకేట్ రాష్ట్ర బార్ అసోసియేషన్ సభ్యులు దుస్స జనార్ధన్ ఆధ్వర్యంలో ఈరవెన్ను గ్రామంలో గల ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థకు దుస్స పుల్లమ్మ నారాయణల జ్ఞాపకార్థం లక్ష రూపాయల విలువ గల బాడీ ఫ్రీజర్(శవ పేటిక)ను జనార్ధన్ బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మల చంద్రబాబు మాట్లాడుతూ పుట్టిన గ్రామాభివద్ధి కోసం జనార్ధన్ నిరంతరం కషి చేయడం అభినందనీయమన్నారు. గ్రామానికి సేవ చేయడం జనార్ధన్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. జనార్ధన్ మాట్లాడుతూ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు శవపేటికను అందించడం ఎంతో సంతప్తి కరంగా ఉందని అన్నారు . గ్రామస్తులు ఐక్యంగా ఉండి గ్రామాన్ని అభివద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, ఉప సర్పంచ్ గాదరి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ సోమనారాయణ, ఆత్మీయ సేవ సంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరామ్, అనుముల మహేందర్, ఏదునూరి మదర్, తోడుసు మల్లేష్, అనంతుల పురుషోత్తం, బిర్రు వెంకటేశ్వర్లు, జక్కుల రాజు , యార రాజు, సింగిరెడ్డి సత్తిరెడ్డి, సోమయ్య, గాదరి సోమయ్య, అనంతుల వెంకటేశ్వర్లు, కారోబార్ కుమార్, కూస సతీష్, లొంక శ్రీనివాస్, సింగిరెడ్డి ఉపేందర్ , సత్యం, భీమయ్య కోతి లక్ష్మయ్య శ్రీను, రామయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా స్థాయిలో వరంగల్ గెలుపు

నవతెలంగాణ-వరంగల్



నిజామ బాద్ జిల్లా ఫిట్నెస్ క్లబ్ లో నిర్వహించిన బ్యాట్ మెంటన్ జిల్లా స్థాయి పోటీలలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చాటి పథకాలను కైవసం చేసుకున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, బెంగళూరు వంటి ఇతర రాష్ట్రాల నుండి జిల్లా స్థాయి పోటీలలో క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు.ఇండోర్ స్టేడియం క్రీడాకారులు హెూరా హెూరీగా ఆడి ప్రథమ ద్వితీయ స్థానంలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం కోచ్ శ్రీధర్ మాట్లాడుతూ ఉదయం సాయంత్రం ఇండోర్ స్టేడియం వచ్చే క్రీడాకారులకు ప్రత్యేక శ్రద్ధతో ఉత్తమ నైపుణ్యాలను పెంపొందించి, వివిధ జిల్లా రాష్ట్ర స్థాయిలో తమ క్రీడాకారులు పథకాలను కైవసం చేసుకున్నారనీ తెలిపారు.అండర్ 19 బాలురు సింగిల్స్ వి. రుపక్ రామన్,అండర్ 19 బాలురు డబుల్స్ విన్నర్ వి రూపక రామన్,రాజ రామన్,అండర్ 19బాయ్స్ డబుల్స్ రన్నర్స్ ఈ సిద్దార్థ ,తులసినాధ్,అండర్ 19 గర్ల్స్ డబుల్స్ విన్నర్ సుక్రుతి,పూజిత రెడ్డి,అండర్ 17 బాయ్స్ డబుల్స్ ఈ సిద్దార్థ ,తులిసినాథ్,అండర్ 17గర్ల్స్ డబుల్స్ విన్నర్ సుకృతి ,పూజిత రెడ్డి, అండర్ 15 బాయ్స్ డబుల్స్ వి రాజ రామన్,అండర్ 15గర్ల్స్ సింగిల్స్ రన్నర్ పూజిత రెడ్డి,అండర్ 15 గర్ల్స్ డబుల్స్ రన్నర్స్ పూజిత రెడ్డి, అండర్ 13 బాయ్స్ డబుల్స్ రన్నర్స్ సాయి తేజ ,ఉజైర్ లు ఉత్తమ ప్రతిభ చాటి పథకాలను కైవసం చేసుకున్నారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రవి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

దానం చేసే కొద్ది పెరిగేది విజ్ఞానం

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ- మట్టెవాడ (కిల వరంగల్)



దానం చేసే కొద్ది పెరిగేది విజ్ఞానం అని, దోచుకెళ్ల లేనిది, ఎంత పంచిన తరిగిపోనిది చదువు మాత్రమే అని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. 34వ డివిజన్ శివనగర్ లోని మెట్ల బావి ప్రాంతంలో స్వతంత్ర సమరయోధుడు మడత కాళిదాస్ విగ్రహ ఆవిష్కరణతో పాటు యూనిక్ హై స్కూల్ చైర్మన్ రవి శ్రీలత ఆధ్వర్యంలో నడుస్తున్న యూనిక్ కిడ్స్ హై స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ తో కలిసి అయన మొదటగా సమరయోధుడు మడత కాళిదాస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నాన్నపనేని నరేందర్ యూనిట్ కిడ్స్ పాఠశాల నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించిన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న వారు మడత కాళిదాస్ సేవలను స్మరించుకుంటూ మాట్లాడరూ పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తున్న యూనిట్ హై స్కూల్ చైర్మన్ రవి, శ్రీలతలను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. యూనిట్ హై స్కూల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించి మంచి పునాదు లు వేయాలని ఉన్నత స్థితిలో ఉంటూ దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించేలా విద్యార్థులను తయారు చేయాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, సిపిఐ రాష్ట్ర నాయకులు సిపిఐ రాష్ట్ర నాయకులు వల్లపు రెడ్డి ఉపేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు జన్ను జాకర్య, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, దుస్స జనార్ధన్, బార్ కౌన్సిల్ సభ్యుడు భీమనాదం శ్రీనివాస్, తాళ్లపద్మవతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్లపల్లి మల్లేశం, వడుప్స వరంగల్ జిల్లా అధ్యక్షులు పల్లేరు వీరస్వామి, పాల్గొన్నారు.



ధ్రువపత్రాలను రెండు రోజుల్లో అందజేయాలి

రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మదర్

నవతెలంగాణ-పాలకుర్తి

కులవత్తులు. చేతివత్తులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సహాయం పథకంకు కులం, ఆదాయం, నివాసం ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఒకటి, రెండు రోజులలో అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ కోరారు.ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో వత్తిదారుల సమావేశంలో రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు తో కలిసి మదర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ. నాయి బ్రాహ్మణ. రజక. కుమ్మరి. మేదరి వంటి కులవత్తులను నమ్ముకొని జీవిస్తున్న వారికి లక్ష వరకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకానికి వివిధ వత్తుల రంగాల వారు మీ సేవలో ధ్రువపత్రాల కొరకు దరఖాస్తులు చేస్తున్నారని తెలిపారు. ధ్రువపత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి వారం,పది రోజులు కాకుండా రెండు రోజుల్లో ధ్రువపత్రాలు అందే విధంగా అధికారులు, ప్రభుత్వం చొరవ చూపాలని . ఈనెల 20 వరకు గడువు ఉన్నందున అప్లై చేసినవారికి నిరాశకు గురికాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సహాయం లో రాజకీయ జోక్యం లేకుండా అప్లై చేసిన అర్హులందరికీ అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వత్తిదాల సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య నాయకులు యాదగిరి రంగయ్య వెంకన్న లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

బమ్మెరలో పోతన పుట్టడం గర్వకారణం

సర్పంచు నాగభూషణం
ఘనంగా తెలంగాణ సాహిత్య దినోత్సవం

నవతెలంగాణ-పాలకుర్తి

భాగవతాన్ని రచించి ప్రపంచంలోనే వెలుగొందిన పోతన బమ్మెరలో పుట్టడం గర్వకారణమని సర్పంచు జలగం నాగభూషణం అన్నారు. తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని బొమ్మెర తో పాటు పోతన మందిరంలో గ్రామ ఉపసర్పంచ్ శివరాత్రి సుధాకర్ తో పాటు గ్రామస్తులతో కలిసి పోతన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పోతన గొప్ప సహజ కవి అని అన్నారు. మారుమూల గ్రామం బొమ్మలలో వ్యవసాయం చేస్తూ భాగవతాన్ని రచించడం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సాహిత్య రంగంలో బొమ్మెర అభివద్ధి చెందుతుందని పోతన స్ఫూర్తితో బమ్మెరను రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయడం అభినందనీయమన్నారు. సాహిత్య దినోత్సవం సందర్భంగా కవులను తలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో ఎందరో గొప్ప గొప్ప కవులు ఉన్నారని గుర్తు చేశారు.తెలంగాణలో కవులకు ప్రభుత్వం గుర్తింపునివ్వడం అభినందనీయమన్నారు. ఈ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవులు పోతన గురించి కవిత గానాలను, పద్యాలను ఆలపించి ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సోమ సత్యం,మాన్యపు భుజేందర్, లతోపాటు గ్రామస్తులు, ఆశా వర్కర్లు,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పుతారు

వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు..

నవతెలంగాణ - మట్టెవాడ(కరీమాబాద్)

రాష్ట్రంలో కెసిఆర్ నియంతృత్వ పాలన కొనసాగుతుందని ప్రజలను పట్టించుకోని బి అర్ యస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా బుద్ధి చెపుతారని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. గడప గడపకు బిజెపి ప్రతి గుండెకు బిజెపి క్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40 డివిజన్ ఉర్సు, దర్గా, చెట్లలల్ల గడ్డ ప్రాంతంలో ఇల్లు ఇల్లు తిరుగుతూ గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు యువకులు బిజెపి తీర్థం పుచ్చుకొగ వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకుందామంటే ఎమ్మెల్యే అందుబాటులో ఉండడం లేదని ప్రజలకు అందుబాటులో లేని ఎమ్మెల్యే తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని ఎన్నో మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలు ఎవరైనా గట్టిగా మాట్లాడితే సంక్షేమ పథకాలను కట్ చేయిస్తానని బెదిరిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. రాజకీయాల్లో రాజకీయ విమర్శలు తప్ప వ్యక్తిగత విమర్శలు ఉండబోవనే ఆలోచన లేకుండా స్థానిక ఎమ్మెల్యే తన మాటలతో దిగజారుడు స్థానానికి జారిపోయారని బహుశా ఆయనకు ఓటమి భయము పట్టుకున్నట్లు ఉందని ఆరోపించారు. గత వర్షాకాలంలో తూర్పు నియోజకవర్గ మునిగే ప్రజలు ఇబ్బందులు పడ్డారని దానిని దృష్టిలో పెట్టుకొని వచ్చే వర్షాకాలంలో ముంపుకు గురికి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పక్కనపెట్టి దశాబ్ది ఉత్సవాలని పార్టీ భవనాలకు శంకుస్థాపనలని చెరువులను పూడుస్తు బిజీగా గడుపుతున్నాడని ఎద్దేవా చేశారు. సెంటు భూమి జాగా కబ్జా చేసిన నేల ముక్కుకు రాస్తానని బహిరంగ ప్రకటిస్తున్న ఎమ్మెల్యేకు మావోయిస్టులు ఎందుకు లేక రాశారని ప్రశ్నించారు. కరోనా సమయంలో నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల యోగక్షేమాలకు తిరిగిన తనను విమర్శించే నైతిక హక్కు తూర్పు ఎమ్మెల్యేకు లేదని అన్నారు. భారత రాష్ట్ర సమితి దౌర్జన్యాలకు భయపడే వారు బిజెపి కార్యకర్తలు కాదని వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓటమి చెందుతారని తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కవులకు కలలకు నిలయం ఓరుగల్లు నగరం

నవతెలంగాణ - మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి ఎదురుగా ఉన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాహితీ దినోత్సవంలో భాగంగా కవి సమ్మేళనంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొని మాట్లాడరూ ఓరుగల్లు జిల్లా కళలకు నిలయమైనదని ఓరుగల్లులో ఎంతోమంది కవులు, కళాకారులు,కవులు, తమ తమ ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. సాహితీ వ్యక్తులకు కవులకు కళాకారులకు గొప్ప గౌరవాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలో, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే , మహేందర్ జీ, వాసంతి తదితరులు పాల్గొన్నారు.

